# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

ఆదివారం 15, సెప్టెంబర్ 2024 | 16 పేజీలు




## పండుటాకులై రాలిపోతున్నా పట్టించుకోని అధికారులు

8వ పేజీలో...





2 లో..

## భద్రతా బలగాలపై మావోయిస్టుల ప్రతీకార చర్య

### యూబీజీఎల్‌లో మెరుపు దాడులు

-నక్సల్ అగ్రనేత హిడ్మా గ్రామంలో చోటుచేసుకున్న ఘటన

-తప్పిన ప్రాణనష్టం

-ధృవీకరించిన సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్

**చర్ల, ప్రభాతవార్త :**
ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లాలో భద్రతా దళాల శిబిరంపై నక్సలైట్లు ప్రతీకార చర్యకు పూనుకున్నారు. సుక్మా జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు కిరణ్ చవాన్ ధృవీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ .. జగర్గుండ పోలీసు స్టేషన్ పరిధిలోని మావోయిస్టు అగ్రనేత హిద్మాకు చెందిన పూర్వీ గ్రామంలో ఉన్న భద్రతా దళ శిభిరంపై దాదాపు 15 నుంచి 20 మంది నక్సలైట్ల బృందం శుక్రవారం సాయంత్రం క్యాంపు సమీపంలోకి చేరుకుని అకస్మాత్తుగా దాడి చేశారని అన్నారు. భద్రతా బలగాలను లక్ష్యంగా చేసుకుని అండర్ బారెల్ గ్రానేడ్ లాంచర్

## కాల్వ పనులు పునరుద్ధరించి రైతులకు సాగునీరందించాలి



2 లో..

**భారీ వరదల కారణంగా 10వేల300కోట్లకు పైగా నష్టం**

**వచ్చేవారం ప్రధానమంత్రి,కేంద్ర హోంశాఖ మంత్రులను కలుస్తా**

**రాష్ట్రానికి వరద సహాయం అందేలా కృషి చేస్తా**

**ఇండ్లు పూర్తిగా నష్టపోయిన వారికి నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 10వేల రూపాయల పరిహారం**

**రాష్ట రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:**
యుద్ధ ప్రాతిపదికన పాలేరు ఎడమ కాల్వ గండి పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందజేయాలని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార,పౌర సంబందాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గంలో పర్యటించారు. ముందుగా కూసుమం మండలం హట్యాతండ వద్ద పాలేరు ఎడమ కాల్వ గండి ప్రదేశాన్ని పరిశీలించారు. పాలేరు ఎడమ కాల్వ గండి పూడిక వివరాలు తాత్కాలికంగా చేపడుతున్న శాశ్వత పునరుద్దరణ పనులు,ప్రధాన కాల్వ, స్లాబ్ పునరుద్దరణ మొదలగు వివరాలను



## పౌర సంఘం నేతలు అరెస్ట్

- నిజనిర్ధారణ కమిటీని అడ్డుకున్న పోలీసులు
- సంఘటనా స్థలానికి చేరుకోకుండానే ముందస్తు చర్యలు
- నిజనిర్ధారణకు ప్రభుత్వం అనుమతించాలి
- ప్రభుత్వం కూడా ప్రత్యేక కమిటీ వేయాలి : ప్రొఫెసర్ హరగోపాల్ డిమాండ్

**పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 14 :**
ఈ నెల 5వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం రఘునాధపాలెంలో జరిగిన మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌పై పౌరహక్కుల సంఘం నిజనిర్ధారణ కోసం వెళుతున్న తరుణంలో పోలీసులు సంఘ నేతలకు గట్టి షాకిచ్చారు. పౌరహక్కుల సంఘం తరుపున 16మంది సభ్యుల బృందం మణుగూరు

2వ పేజీలో...

## సామాజిక బాధ్యతను.. మరిచారు..

**పాల్వంచ క్రైమ్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:**
రాష్ట్ర మంత్రి శ్రీనివాసరెడ్డి శనివారం రాత్రి జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పాల్వంచ కే ఎస్ పి రోడ్ లో మంత్రి పర్యటన జరుగుతున్న సమయంలో ట్రాఫిక్కు తీవ్ర ఆటంకం కలిగింది అత్యవసరంగా ఒక పేషెంట్‌ను తీసుకెళు _న్న అంబులెన్స్ ట్రాఫిక్ లో ఇరుక్కుపోయింది ఎన్నిసార్లు హారన్ వేసిన మంత్రి పర్యటనలో కొంచెం కూడా దారి ఇవ్వలేదు కార్యకర్తలు అభిమానులు నాయకులు అందరూ గుమ్మి కూడటంతో

2 లో..

అంబులెన్స్‌కు ఆటకం కలిగించిన మంత్రి ప్రోగ్రాం - ఆగ్రహం వ్యక్తం చేసిన పట్టణ ప్రజలు



## రివాల్వర్‌తో కాల్చుకుని.. జవాన్ మృతి

**చర్ల, ప్రభాతవార్త :**
ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లా గదిరాస్ పోలీసు స్టేషన్ పరిధిలోని శనివారం ఉదయం ఓ సీఆరపీఎఫ్ జవాన్ తన సర్వీస్ రైఫిల్‌తో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ సైనికుడు రెండు రోజుల క్రితమే సెలవు పెట్టి తిరిగి వచ్చాడు. ఆత్మహత్యకు గల కారణం ఇంకా స్పష్టంగా



2 లో..

# కాల్వ పునరుద్ధరించి రైతులకు సాగునీరు అందించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

మంత్రి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాల్వ పరిశీలించి ప్రస్తుతం రైతులకు సాగునీరు అందించడానికి చేపట్టే పనులతో పాటు శాశ్వత పునరుద్ధరణ పనులు కూడా సమాంతరంగా జరగాలని మంత్రి అన్నారు. ఎడమ కాల్వ గండి పూడిక పనులు 24గంటల పాటు జరగాలని, ఇక్కడ అవసరమైన లైటింగ్ ఏర్పాట్లు చేయాలని, కాల్వ తవ్వకం, లైనింగ్ పనులు సమాంతరంగా జరగాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కాల్వ పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన నిర్వహించి 4రోజుల్లో పూర్తి చేసి పంట పోలాలకు సాగునీరు వదలాలని కాల్వ యూటి స్లాబ్, పాలేరు ఎడమ కాల్వ శాశ్వత పునరుద్ధరణ పనులు సైతం చేపట్టి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. భారీ వరదల వల్ల కల్గిన నష్టాలపై మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 6 వరకు రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన అతి భారీ వర్షాలు వరదల కారణంగా దాదాపు 10వేల300కోట్లకు పైగా నష్టం వాటిల్లిందని అన్నారు. గంటల వ్యవదిలో 37 నుండి 38 సెంటీమీటర్ల మేర కుంభ వృష్టి లాంటి వర్షం కురవడం వల్ల వాగులు, వంకలు ఏకమై భారీ ఎత్తున వరదలు వచ్చి ఇండ్లు, పశువులు, పంట పోలాలు, రోడ్లు, బ్రిడ్జిలు పెద్ద ఎత్తున నష్టపోయామని దీనికి సంబంధించి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందించడం జరిగిందని మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి వచ్చిన భారీ విపత్తు నుంచి ప్రజలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని సహాయాన్ని కోరామని, ముఖ్యమంత్రి అభ్యర్ధన మేరకు రాష్ట్రంలో కేంద్ర, ప్రభుత్వ బృందాలు పర్యటించి క్షేత్రస్థాయిలోని పరిస్థితులను గమనించాయని మంత్రి తెలిపారు.

భారీ వర్షాల కారణంగా పాలేరు ఎడమ కాల్వకు గండి పడిందని అదే విధంగా మద్యతరహా నీటి పారుదల ప్రాజెక్టులు, కొన్ని చెరువులు దెబ్బతిన్నాయని వీటిని యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు చేసి రైతులకు సాగునీరు సరఫరా చేయడం జరుగుతుందని ఆ పనులను నేడు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించామని మంత్రి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వరద సహాయం కోసం అభ్యర్ధన చేసి సమాంతరంగా ప్రజలను ఆదుకునే దిశగా రాష్ట్రం పనిచేస్తుందని, పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10వేల రూపాయల చొప్పున పరిహారాన్ని త్వరలోనే అందజేయడం జరుగుతుందని పూర్తి స్థాయిలో ఇల్లు నష్టపోయిన పరిహారాన్ని త్వరలోనే అందజేయడం జరుగుతుందని, పూర్తిస్థాయిలో ఇల్లు నష్టపోయిన ప్రజలకు నెలాఖరు వరకు ఇందిరమ్మ ఇండ్ల క్రింద 5లక్షల రూపాయలు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. వరదల కారణంగా పాక్షికంగా ఇండ్లు దెబ్బతిన్న వారికి 16వేల500రూపాయల ఆర్దిక సహాయం అందించామని, కేంద్ర ప్రభుత్వం నుంచి సహాయం అందిన తర్వాత రైతులకు మరింత సాయం అందించే దిశగా తమ ప్రభుత్వం ఆలోచన చేస్తుందని మంత్రి తెలిపారు. మన రాష్ట్రంలో ఉన్న 8 బెటాలియన్లలో ఒక్కో బెటాలియన్ నుండి 100 మంది పోలీస్ సిబ్బందిని ఎంపిక చేసి వరద సహాయక చర్యలపై ప్రత్యేక శిక్షణ అందించి,కావాల్సిన పరికరాలు సమకూర్చి, వరద సహాయం కోసమే ప్రత్యేకంగా కేటాయించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, భవిష్యత్తులో వచ్చే విపత్తుల నుంచి ప్రజలను రక్షించేందుకు అవసరమైన పడవలు, ఇతర సామాగ్రి పూర్తి స్థాయిలో కొనుగోలు చేసి సన్నద్ధమవుతాయని మంత్రి తెలిపారు.వరదలను పరిశీలించేందుకు మన రాష్ట్రానికి వచ్చిన కేంద్ర మంత్రుల సహకారం తీసుకుని అధిక సహాయం సాధన దిశగా కృషి చేస్తామని, వచ్చేవారం ప్రధానమంత్రి, కేంద్ర హోంశాఖ మంత్రుల సమయం తీసుకొని ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో మంత్రుల బృందం వెళ్లి విపత్తు సహాయం కోసం ప్రతిపాదనలు అందిస్తామని, విపత్తు సమయంలో ఎలాంటి బేషజాలకు తమ ప్రభుత్వంపోదని, మన రాష్ట్రానికి అత్యధికంగా కేంద్రం నుంచి విపత్తు సహాయం సాధన దిశగా కృషి చేస్తామని మంత్రి తెలిపారు.అనంతరం వరద ప్రభావితమైన కూసుమంచి మండలం మల్లాయిగూడెం, కట్టు కాచారం,తిరుమలాయపాలెం మండలం రావిచెట్టు తండ వద్ద దెబ్బతిన్న రోడ్లు, బ్రిడ్జి, విద్యుత్ స్థంబాలు పరిశీలించి వాటి పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో మంత్రి వెంట ఇరిగేషన్ ఇఇలు వెంకటేశ్వరరావు, అనన్య, ఆర్అండ్బి ఎస్ఇ హేమలత, ఖమ్మం ఆర్డీవో జి.గణేష్, వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు సరిత, ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి, అధికారులు తదితరులు ఉన్నారు.

# సుక్మా జిల్లాలో భద్రత బలగాలపై నక్సలైట్ల ప్రతీకార చర్య

**(మొదటి పేజీ తరువాయి..)**

(యూబీజీఎల్) ద్వారా 15 నుంచి 20 గ్రెనెడ్‌లను కాల్చారని పేర్కొన్నారు. వెంటనే స్పందించిన భద్రతా దళాలు ఎదురు కాల్పులు జరిపాయని, గంటల తరబడి జరిగిన ఈ ఎన్‌కౌంటర్ అనంతరం నక్సలైట్లు పారిపోయారని పేర్కొన్నారు. ఈ దాడికి భద్రతా బలగాలు ధీటుగా సమాధానం ఇచ్చాయని, ఆ తరువాత నక్సలైట్లు అడవి, చీకటిని ఉపయోగించుకుని తప్పించుకున్నారని తెలిపారు. ఘటనా స్థలం నుంచి భారీగా ఆయుధాలు, నక్సలైట్‌ల సామాగ్రిని, భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయని, ఈ దాడిలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తెలియజేశారు.

# రివాల్వర్‌తో కాల్చుకుని జవాన్ మృతి

**(మొదటి పేజీ తరువాయి..)**

తెలియరాలేదు. గత 20 రోజుల్లో రాష్ట్రంలో ఐదుగురు సైనికులు కాల్చుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా వీరిలో నలుగురు చనిపోయారు. పోలీసు అధికారులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి .. సీఆర్‌పీఎఫ్ 226 బెటాలియన్ సైనికుడు విపుల్ భూయాన్ అస్సాం నివాసి. అతన్ని గదిరాస్ క్యాంపులో ఉంచారు. శనివారం ఉదయం సైనికుడు శిభిరంలోని బాత్రూమ్‌కు వెళ్ళి కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. బుల్లెట్ శబ్ధం విని తోటి సైనికులు రాగా తాను అప్పటికే మరణించాడు. సెలవుల నుంచి శిభిరానికి తిరిగి వచ్చినప్పటి నుంచి జవాన్ మనస్థాపానికి గురైనట్లు ప్రాథమిక విచారణలో తేలింది. అయితే సమస్య ఆత్యహత్మకు దారితీసిన కారణాలు వెల్లడి కాదని, సైనికుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించామని విలేకర్ల సమావేశంలో వెల్లడించారు.

# మిషన్ భగీరథ ఆపరేటర్లకు జీతాలు వెంటనే విడుదల చేయాలి

## 26 నుండి ఆపరేటర్ల నిరవధిక సమ్మె

## సిఐటియు నాయకులు పాపగంటి రాంబాబు

**ఖమ్మం,సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:**




మిషన్ భగీరథ సబ్‌స్టేషన్‌లో పనిచేస్తున్న ఆపరేటర్లకు 6నెలలుగా జీతాలు విడుదల చేయడం లేదని వెంటనే మిషన్ భగీరథ ఆపరేటర్స్ జీతాలు విడుదల చేయాలని సిఐటియు నాయకులు పాపగంటి రాంబాబు డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐటియు నాయకులు పాపగంటి రాంబాబు మాట్లాడుతూ ప్రజలకు ప్రతిరోజుమిషన్ భగీరథ నీటిని విడుదల చేసి వారి దాహార్తిని తీర్చడంలో మిషన్ భగీరథ సబ్ స్టేషన్ ఆపరేటర్స్ కృషిమరువలేనిదన్నారు. అలాంటి వారి జీతాలు 6నెలలుగా ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు. ఆపరేటర్స్ జీతాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల మిషన్ భగీరథ సబ్ స్టేషన్ ఆపరేటర్స్ ఈనెల 26 నుండి నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో సిఐటియు నాయకులు అన్నం వెంకయ్య, తిరుమలచారి, సబ్‌స్టేషన్ ఆపరేటర్స్, తగరం శ్రీకాంత్, ఉపేందర్‌రెడ్డి, హతిరాం, సందీప్, సలీం,లక్ష్మయ్య, మారేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# పౌరహక్కుల సంఘం నేతలు అరెస్ట్

**(మొదటి పేజీ తరువాయి..)**

చేరుకోగానే అదుపులోకి తీసుకున్న పోలీసులు రఘునాధపాలెం వెళ్లకుండా గట్టి బందోబస్తు నడుమ సబ్‌డివిజన్‌లోని అశ్వాపురం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. శనివారం రోడ్డు, రైలు మార్గాల ద్వారా ఉదయం 7గంటల కల్లా మణుగూరు చేరుకున్న పౌరహక్కుల సంఘం బృందాన్ని వేర్వేరు ప్రాంతాల్లో బస్టాండ్, రైల్వేస్టేషన్‌ల వద్ద 16మంది పౌరహక్కుల సంఘం నేతలను పోలీసులు అరెస్టు చేశారు. పౌరహక్కుల సంఘం నేతలు రఘునాధపాలెం ఎన్‌కౌంటర్‌పై నిజనిర్ధారణ కోసం వచ్చిన తరుణంలో పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని తెలుసుకున్న పలు వామపక్ష నేతలు వారిని కలిసేందుకు చేసిన ప్రయత్నాలను కూడా పోలీసుల నియంత్రించారు. అశ్వాపురం పోలీస్‌స్టేషన్‌లో సుమారు 5గంటల పాటు పూర్తి పోలీసు నిర్భంధంలో నేతలను ఉంచి విచారించిన సబ్‌డివిజన్ పోలీసులు ప్రత్యేక వాహనం ద్వారా ఖమ్మం తరలిస్తున్నట్లుగా సమాచారం ఇచ్చినప్పటికీ ఎక్కడికి తరలించారన్న విషయం మాత్రం పూర్తిస్థాయిలో అధికారికంగా ప్రకటించకపోవడం గమనార్హం. నేతలపై అరెస్టును కూడా పోలీసులు నిర్ధారించలేదు. పౌరహక్కుల సంఘం నేతలు ఏమయ్యారన్న విషయంపై ఆందోళన చెందుతున్న సంఘం నేతలు పోలీసులపై మండిపడుతున్నారు. గతంలో ఎన్‌కౌంటర్‌లు జరిగిన సందర్భంగా సంఘటనా స్థలాలలో విచారణ చేపట్టేందుకు పౌరహక్కుల సంఘానికి ఎటువంటి అడ్డంకులు ఎదరయ్యేవి కావని, అనేక ఎన్‌కౌంటర్లపై పౌరహక్కుల సంఘం తమ విచారణలో ఎన్‌కౌంటర్లు జరిగిన తీరును వివరిస్తూ నివేధికలు రూపొందించడం తద్వారా ఎన్‌కౌంటర్‌లలో మరణించిన అమరవీరుల కుటుంబాలకు న్యాయం జరిగేలా చూసిన సంఘటనలు కూడా కోకొల్లలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ నెల 5న జరిగిన రఘునాధపాలెం ఎన్‌కౌంటర్‌పై అనేక అనుమానాలు ఉన్నాయని, వీటిని నిజనిర్ధారణ చేసేందుకు సంఘటనా స్థలాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించేందుకు వచ్చిన రాష్ట్ర, జిల్లా స్థాయి నేతలపై పోలీసులు చేపట్టిన చర్యలను పౌరహక్కుల సంఘం గట్టిగా ఖండించింది. పౌరహక్కుల సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ లక్ష్మణ్, కార్యదర్శి నారాయణతో పాటు అరెస్టు కాబడ్డ 14మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు గోప్యంగా రహస్య ప్రాంతంలో విచారిస్తున్నట్లుగా సమాచారం. తెలంగాణ రాష్ట్రంలో దశాబ్దకాలం తర్వాత జరిగిన అతిపెద్ద ఎన్‌కౌంటర్‌గా మావోయిస్టు పార్టీకి తీవ్ర నష్టాన్ని కల్గించిన రఘునాధపాలెం ఎన్‌కౌంటర్ నిజనిర్ధారణ జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని భావించిన పౌరహక్కుల సంఘం వాస్తవాలు తెలుసుకోవడం కోసం శనివారం చేపట్టిన కార్యక్రమాన్ని ఆదిలోనే పోలీసులు అడ్డుకోవడంపై పౌరహక్కుల జాతీయనేత ప్రొఫెసర్ హరగోపాల్ తీవ్రంగా ఖండించారు. ఎన్‌కౌంటర్‌పై నిజనిర్ధారణ కోసం మణుగూరు వెళ్లిన 16మంది సభ్యుల బృందాన్ని వెంటనే విడుదల చేయాలని, కమిటీ అక్కడికి వెళ్లేందుకు అనుమతినివ్వడంతోపాటు ప్రభుత్వమే ఒక ప్రత్యేక కమిటీ ఏర్పాటుచేసి ఎన్‌కౌంటర్‌లోని నిజానిజాలను బయటపెట్టాలని హరగోపాల్ డిమాండ్ చేశారు.

# సామాజిక బాధ్యతను.. మరిచారు

**(మొదటి పేజీ తరువాయి..)**

అంబులెన్స్ అక్కడే ఉండిపోయింది దీంతో పోలీస్ లా తర్వాత అంబులెన్స్ కు రూటు క్లియర్ చేసినరు.ఇది చూసిన పట్టణ ప్రజలు అభిమానులు కార్యకర్తల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు సామాజిక బాధ్యతను మరిచి ఇలా ప్రవర్తించడం సరికాదని చెప్తున్నారు అత్యవసరమైతే తప్ప అంబులెన్స్ లో ఎవరిని తీసుకెళ్లరు ఈ చిన్న విషయం కూడా తెలియదా. అంబులెన్స్ కు దారి ఇవ్వకుండా పర్యటన జరుగుతుంటే నాయకులు ఎందుకు నోరు మెదపలేదని ప్రశ్నించారు. మంత్రి పర్యటన సందర్భంగా అంబులెన్స్ కు దారి ఇవ్వకపోవడం అనే విషయం ఇప్పుడు సామాజిక మాధ్యమాలు, సోషల్ మీడియా వేదికగా ప్రజలు చర్చించుకుంటున్నారు.

**- మంత్రిగారి మెప్పుకోసం అధికారుల హడావుడి?**

ఆ మంత్రి గారు వస్తే తప్ప అధికారులకు చలనం ఉండదు. ఆగస్టు 9 న హడావుడిగా మంత్రిగారి పర్యటన ఉండటం వల్లన దమ్మపేట సెంటర్ టు కుంటినాలుగుగూడెం తాత్కాలిక గుంతలు పూడ్చడం జరిగింది. ఐతే వానలు సంభవించి మరి అత్యంత ప్రమాదకరంగా మారిన అధికారులకు చలనం ఉండలేదు గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టలేదు. అదే విధంగా శనివారం హడావుడిగా మంత్రిగారి ప్రోగ్రాం ఉంటే సమయం 6:30 నుండి 7 గంటల వరకు గుంతలు హడావుడిగా పూడ్చడం జరిగింది. సామాన్య ప్రజలు రోడ్డు ప్రమాదాలకు గురైన ఇబ్బందులు పడుతున్న మున్సిపాలిటీ అధికారులకు అండ్ ఆర్ అండ్ బి అధికారులు పట్టదా అని సోషల్ మీడియా ద్వారా ప్రజలు ప్రశ్నిస్తున్నారు..

# రెజొనెన్స్ శ్రీనగర్‌లో జాతీయ హిందీ భాషా దినోత్సవ వేడుకలు

**ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:**

స్థానిక శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్‌లో శనివారం నాడు జాతీయ హిందీ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14న జాతీయ హిందీ భాషా దినోత్సవంగా జరుపుకుంటామని, భారత స్వాతంత్రోద్యమంలో అఖిల భారతాన్ని చైతన్యం చేసి ఏకతాటిపై నడిపేందుకు హిందీ భాషా ఆనాడు దోహదపడిందని స్వతంత్ర్య భారతదేశంలో రాజ్యాంగ రచనను దేవనాగరి లిపిలో రాయబడిన హిందీ భాషను అధికారిక భాషలలో ఒకటిగా తీర్మానించారని దీనికోసం బియోహార్ రాజేంద్ర సింహలాంటి వారు అలుపెరగని



పోరాట ఫలితంగా వారి జన్మదినమైన సెప్టెంబర్ 14న 1949 నుంచి హిందీని జాతీయ అధికార భాషగా రాజ్యాంగ సభ హిందీని భారతదేశ అధికార భాషగా ఆమోదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ శ్రీమతి కొండా కృష్ణవేణి పాల్గొని మాట్లాడుతూ హిందీ భాషా దినోత్సవ సందర్భంగా స్కూల్‌లో విద్యార్థులలో దాగి ఉన్న అంతర్గత శక్తులను నైపుణ్యాలను వెలికితీయుటకు ఉపన్యాస, వ్యాస రచన పోటీలను నిర్వహించి వాటిలో విజేతలుగా నిలిచిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులను అందజేసి వారిలో జాతీయ భాష పట్ల, జాతీయ కవుల పట్ల గౌరవాన్ని, ఆసక్తిని పెంపొందింపజేస్తూ వారిలో ఉత్సాహాన్ని నింపుతూ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# తల్లాడ మండలంలో ఎమ్మెల్యే రాగమయి సుడిగాలి పర్యటన

**వరద బాధితులకు బియ్యం సేకరణ**

**వినాయకుడి పూజల్లో అన్నదానాలు ప్రారంభించిన ఎమ్మెల్యే**

*తల్లాడ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త*

తల్లాడ మండలంలో శనివారం ఎమ్మెల్యే మట్టా రాగమయి సుడిగాలి పర్యటన చేశారు. నూతనకల్, కుర్నవల్లి, కేశవాపురం, గొల్లగూడెం గ్రామాల్లో వినాయకుడి పూజా కార్యక్రమాల్లో పాల్గొని అన్నదాన



కార్యక్రమాలను ప్రారంభించారు. నూతనకల్, కుర్నవల్లి, కేశవాపురం గ్రామాల్లో ఎమ్మెల్యేను సన్మానించారు. కుర్నవల్లిలో ప్రజల నుండి పలు విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కుర్నవల్లిలో ప్రజల భాగస్వామ్యంతో సేకరించిన బియ్యాన్ని ఎమ్మెల్యే జెండా ఊపి ఖమ్మం



వరద బాధితుల సహాయార్థం పంపించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కొండలరావుతో పాటు కేశవాపురం మాజీ సర్పంచ్ వనిగండ్ల అలెఖ్యా అశోక్, కట్టా రమాకాంత్, నాయకులు కాపా సుధాకర్, రఘుపతిరెడ్డి, దుం దేటి వీరారెడ్డి, కొమ్మినేని ప్రభాకరరావు, పాశంగులపాటి లక్ష్మీనారాయణ, అన్నం కోటిరెడ్డి, కళావతి, అన్నం వెంకటేశ్వరరెడ్డి, పోతురాజు కోటయ్య, గణేశుల రవి, జక్కంపూడి కిషోర్, గంటల వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో మంత్రి పొంగులేటి పర్యటన

**గణేష్ మండపాల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంత్రి**

*సత్తుపల్లి,సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:*

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సత్తుపల్లి పట్టణంలో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో



పాల్గొనేందుకు రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం హాజరైయ్యారు. సత్తుపల్లి పట్టణంలోని గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్‌లకు పట్టణంలోని కోదండ రామాలయం ప్రాంగణంలో మరియు జేవీఆర్ పార్కు ఎదురుగా



ఏర్పాటు చేసిన ప్రసన్న గణపతి మండపంలో (మనగుడి), ఖుషి బైపాస్‌రోడ్డులో ఏర్పాటు చేసిన మండపంలో అలాగే సింగరేణి క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన మండలపంలో మరియు జూపల్లి హాస్పిటల్ రోడ్డులో తదితర మండపాలకు విచ్చేసిన మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే డ.ఆ మట్టా రాఘమయి దయానంద్‌కు ఉత్సవ కమిటీలు పూర్ణ కుంభాలతో ఆయా కమిటీల సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం వారు గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, పాడిపంటలతో ఉండాలని ఆ విఘ్నేశ్వరుడిని ప్రార్థించారు. మంత్రి పొంగులేటికి ఎమ్మెల్యే డా. రాఘమయిలకు ఉత్సవ కమిటీల నిర్వాహకులు వందనపు సత్యనారాయణ, సోమిశెట్టి శ్రీధర్, పసుమర్తి గోపాలరావు, కూసంపూడి శ్రీనివాసరావు, గాదెరెడ్డి రాంబాబు రెడ్డి తదితర కమిటీ బాధ్యులు సాధరంగా స్వాగతం పలికారు. వారి వెంట మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, సత్తుపల్లి , కల్లూరు మార్కెట్ కమిటీల చైర్మన్‌లు దోమ ఆనంద్, భాగం నీరజ, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, కౌన్సిలర్లు గ్రాండ్ మౌలాలి, దూదిపాల రాంబాబు, కంటె నాగలక్ష్మీ, పద్మావతి జ్యోతి, కమల్ పాషా, పట్టణ ప్రముఖులు హాజరైన వారిలో ఉన్నారు.

# నేరాలు-దారుణాలు

## రైస్ మిల్లులపై జేసి ఆకస్మిక దాడులు

*పెనుబల్లి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త*

మండల పరిధిలోని అడవిమల్లెల గ్రామ పరిధిలో గల రైస్‌మిల్లులపై జాయింట్ కలెక్టర్ శనివారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ప్రభుత్వానికి సప్లై చేయాల్సిన బియ్యాన్ని అందించకుండా స్వాహా చేశారనే ఆరోపణలపై దాడులు చేసినట్లు సమాచారం. ఈ దాడులలో జేసితో పాటు సివిల్ సప్లై అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని వ్యక్తి మృతి

*ములకలపల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:*

గుర్తు తెలియని వ్యక్తి చెట్టుకు ఉరివేసుకొని మృతిచెందిన సంఘటన





మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని ఆనందాపురం గ్రామ శివారులో రోడ్డుపక్కన గల చెట్టుకు ఉరివేసుకొని మృతి చెంది ఉన్నాడు. బాటసారులు గమనించి పోలీస్‌కు సమాచారం అందించగా మృతుడి ఆచూకి కోసం ఆరా తీస్తున్నారు. ములకలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దాదాపు 55 సంవత్సరాల వయస్సు ఉండే వ్యక్తి వివరాలు తెలియాల్సి ఉందని మృతదేహం ఆచూకి తెలిసిన వారు 8712682058, 8712682048, 8712682008 నెంబర్‌లకు సంప్రదించాలని ఎస్ఐ కె రాజశేఖర్ తెలిపారు.

# సాయుధ పోరాటం ప్రపంచానికే ఆదర్శం

**సిపిఐ నాయకులు దండు**

*సత్తుపల్లి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:*

భూమి కోసం, భుక్తి కోసం పీడిత జన విముక్తికోసం సాగిన వీర తెలంగాణ విప్లవ రైతాంగ పోరాటం ప్రపంచానికే ఆదర్శమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు ఈనెల 11 నుండి 17వ తేదీ వరకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించబడుతున్నాయని దీనిలో భాగంగా శనివారం నుండి జిల్లా వ్యాప్తంగా 5వ పోరాట వారోత్సవాలు నిర్వహించ తలపెట్టినట్లు ఆయన అన్నారు. సత్తుపల్లి మండలం,బీమవరం గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈనెల 16న నియోజకవర్గ పరిధిలోని తల్లాడ మండలం, పాత పినపాక గ్రామంలో, అదే రోజు సత్తుపల్లి మండలం, యాతాలకుంట గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు కా॥ నల్లమోతు పిచ్చయ్య, కొర్స జోగయ్య, పెంటమ్మ స్థూపాల వద్ద సాయుధ పోరాట సభ నిర్వహించ తలపెట్టినట్లు

ఈ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు, ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా నాయకులు సింగ్ నర్సింహారావు హాజరువుతున్నారని దండు ఆదినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పిల్లి బుచ్చాలు, ఎస్‌కె. రంజాన్‌బీ, ఎస్‌కె. హమీద్, రాజమ్మ, సత్యవతి, వెంకటేశ్వరరావు, శివ సామ్రాజ్యం, పార్వతి, సీతామహాలక్ష్మీ, సుశీల, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.



# భారత సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శం

**- పండగ ఉత్సవాలు ఐకమత్యానికి వేదికగా నిలవాల**

**- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

**- గణేష్ మంటపాలను సందర్శించి శుభాకాంక్షలు తెలిపిన నేతలు**

*కొత్తగూడెం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :*

భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచారాలు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని ఇది భారత పౌరులుగా మనం గర్వించదగ్గ విషయమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉత్సవ కమిటీల ఆహ్వానం మేరకు శనివారం పట్టణ, పరిసర ప్రాంతాల్లోని మంటపాలు సందర్శించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ పండుగలు, ఉత్సవాలు ప్రజల మధ్య ఐక్యత పెంచేందుకు సోదరభావాన్ని పెంపొందిచేందుకు వేదికలుగా నిలుస్తు న్నాయన్నారు. కులమతాలకతీతంగా అన్ని పండుగలు కలిసి మెలిసి జరుపుకోవడం ఐక్యతకు నిదర్శనమన్నారు. గణేష్ ఉత్సవ కమిటీలు ఉత్సవాలను ఘనంగా



నిర్వహించడమే కాకుండా పేదలకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టడం, అందరికి ఏకతాటిపైకి తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ ఆనవాయితీని భవిష్యత్తులో మరింత ఉత్సాహంగా నిర్వహించాలని సూచించారు. మండపాల వద్ద పారిశుధ్య సమస్య, విద్యుత్ సమస్య తలెత్తకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఉత్సవ కమిటీల బాధ్యులు కూనంనేనిని, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె. సాబీర్ పాషాను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు దుర్గరాశి వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి మురళి, గెద్దాడ నగేష్, పోలమూరి శ్రీనివాస్, రాంజీ, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, సుగుణ, పిడుగు శ్రీనివాస్, నేరెళ్ళ సమ్మక్క, లగడపాటి రమేష్, పి. సత్యనారాయణచారి, బోయిన విజయ్ కుమార్, యూసుఫ్, ధర్మరాజు, దాసరి శ్రీనివాస్, నేరెళ్ళ రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## దివ్యాంగ చిన్నారుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

భద్రాచలం, ప్రభాతవార్త :



చెవిటి, మూగ దివ్యాంగ చిన్నారులు తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ ఒకరినొకరు ఆనందాన్ని పంచుకుంటూ వికాసం పాఠశాలలో చదువుకోవడం చాలా సంతోషకరమని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ సతీమణి మనీషా సంతోషం వ్యక్తం చేశారు. శుక్రవారం రాత్రి ఐటిడిఏ కారాయలయంలోని నివాస గృహాలలో మహాగణపతి నవరాత్రి కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సంతర్పణ (అన్నదాన) కార్యక్రమంలో దంపతులు ఇద్దరూ పాల్గొని భక్తులకు ప్రసాదం అందించిన అనంతరం ఆ రోజు రాత్రి భద్రాచలంలోని వికాసం పాఠశాలలో చదువుతున్న వారికి సంతర్పణ అన్న ప్రసాదాలు అందించి పిల్లలతో సరదాగా గడిపారు. పాఠశాలలో చిన్నారులకు హియరింగ్ ఎయిడ్ ఉపాధ్యాయునిలు బోధించే విధానాన్ని మరియు స్పీచ్ ట్రైనర్ ద్వారా విద్యార్థులకు మాటలు ఇచ్చే విధానాన్ని ఆమె పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. చెవిటి, మూగ, దివ్యాంగ చిన్నారుల తమకు ఇది కావాలని అడగలేరని వారిని మీరే తల్లిదండ్రులకుగా భావించి వారికి అన్ని విధాలుగా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రిన్సిపల్‌కు సూచించారు అనంతరం ఉపాధ్యాయుల సైగల ద్వారా చిన్నారుల నాట్యాన్ని తిలకించి ఆనందం వ్యక్తం చేస్తూ నెలకు ఒకసారి తప్పనిసరిగా వికాసం పాఠశాలను సందర్శిస్తానని, పిల్లల యొక్క మంచి చెడ్డలు తెలుసుకుని వారితో ఉండడానికి సమయం కేటాయిస్తానని ప్రిన్సిపల్‌కు, పిల్లలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వికాసం పాఠశాల ప్రిన్సిపల్ స్వప్నకుమారి, ఉపాధ్యాయునిలు ప్రియాంక, అరుణ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్త్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



# కమ్యూనిస్టు యోధుడు సీతారాం ఏచూరి

**-కామ్రేడ్ సీతారాం ఏచూరి సంతాప సభలో వక్తలు**

**-సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, ఏ.జే.రమేష్‌లు**



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

కమ్యూనిస్టు యోధున్ని, గొప్ప రాజనీతిజ్ఞుణ్ణి ధీరోదాత్తుడుని కోల్పోయామని, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికే తీరని లోటు అని సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు, ఏ.జే.రమేష్‌లు అన్నారు. సీపీయం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి సంతాప సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. కామ్రేడ్ సీతారాం ఏచూరి విద్యార్థి ఉద్యమం నుంచి వామపక్ష భావాలపై మొగ్గు చూపి మార్క్సిస్టు ఉద్యమంలోకి వచ్చి సీపీయం కేంద్ర కమిటీ సభ్యుడిగా, పొలిట్ బ్యూరో సభ్యుడిగా, జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారని అన్నారు. 2005లో పశ్చిమ బెంగాల్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికై 2005 నుంచి 2017 వరకు ఉత్తమ పార్లమెంటేరియన్‌గా పార్లమెంట్‌లో ఉన్నారని అన్నారు. సీపీయం అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా భారతదేశంలో మార్క్సిస్టు ఉద్యమాన్ని అనేక ఆటంకాలను అధిగమనించి ముందుకు తీసుకుపోయారని అన్నారు. దేశ రాజకీయాలలో సెక్యులరిజం కాపాడేందుకు విశేషమైన కృషి చేశారని అన్నారు. 1996లో యునైటెడ్ ఫ్రంట్ ఏర్పాటులో, కామన్ మినిమం ప్రోగ్రాం తయారు చేసే బడుగు బలహీన వర్గాల ఎజెండాను రాజకీయ ఎజెండాగా మార్చిన మహానేత కామ్రేడ్ సీతారాం ఏచూరి అన్నారు. తన మేధోశక్తితో దేశ రాజకీయాలలో ఒక చెరగని ముద్ర వేశారని కొనియాడారు. అంతర్జాతీయ రాజకీయాలలో తనదైన శైలి ప్రదర్శించారని, క్యూబా అధ్యక్షుడు ఫెడరల్ కాస్ట్రోతో నిరంతరం చర్చలు చేసేవారని అన్నారు. ఆదర్శవంతమైన జీవినాన్ని సాగిస్తూ తాను నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు సాగిన ధీరోదాత్తుడు కామ్రేడ్ ఏచూరి అన్నారు. కామ్రేడ్ ఏచూరి ఆశయ సాదన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సీపీయం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.బీ.నర్సారెడ్డి వందన సమర్పణ చేశారు. ముందుగా కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సంతాన సభలో డిగ్రీ కళాశాల మాజీ ప్రిన్సిపల్, టీజేఎస్ నాయకులు తిప్పన సిద్దులు, సీపీయం సీనియర్ నాయకులు మాజీ డీసీసీబీ చైర్మన్ యలమంచి రవికుమార్, సీపీఐ భద్రాచలం డివిజన్ నాయకులు రావులపల్లి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అరికెళ్ళ తిరుపతిరావు, టీ.వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ప్రచార కార్యదర్శి కొడాలి శ్రీనివాస్, టీఆర్ఎస్ పట్టణ నాయకుడు ఏ.సునీల్‌కుమార్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ రామలింగేశ్వర రావు, ఐలు జిల్లా అధ్యక్షుడు ఎం.వీ.ప్రసాదరావు, ప్రముఖ వ్యాపారవేత్త పల్లింటి దేశప్ప, కొండరెడ్డి సంఘ జాతీయ నాయకులు ముర్ల రమేష్, లిటిల్ ఫ్లవర్స్, స్కూల్ చైర్మన్ సాయిసూర్య తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో భద్రాద్రి ఆదివాసీ సమితి నాయకులు పూనం వీరభద్రం, రవివర్మ, కృష్ణ, సిటి కేబుల్ అధినేత కోడూరు సత్యనారాయణ, యూటీఎఫ్ నాయకులు ఏ.వెంకటేశ్వర్లు, విజయ్, మాల మహానాడు నాయకులు దాసరి శేఖర్, అల్లాడి పాల్‌రాజ్, మైనార్టీ నాయకులు మునాఫ్, రోటరీ క్లబ్ అధ్యక్షుడు రమేష్, బాలాజీ, సీపీయం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యుడు బండారు శరత్‌బాబు, సున్నం గంగా, వై.వెంకటరామారావు, పీ.సంతోష్‌కుమార్, నాదెళ్ళ లీలావతి, పట్టణ కమిటీ సభ్యుడు డీ.సీతాలక్ష్మి, జీవన జ్యోతి, నాగరాజు, శ్రీను, లక్ష్మణ్, భూపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైం నేరస్తుడు అరెస్టు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో కాకుండా మరికొన్ని రాష్ట్రాల్లో అమాయక ప్రజలను కస్టమర్ కేర్ సర్వీసెస్ పేరుతో సైబర్ క్రైమ్ ద్వారా దోచుకుంటున్న జార్ఖండ్‌కు చెందిన విధుర్ మహాతోను దుమ్ముగూడెం పోలీసులు శనివారం అరెస్టు చేసి భద్రాచలం కోర్టులో హాజరు పరిచారు. దుమ్ముగూడెం పోలీసులు చెప్పిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. దుమ్ముగూడెం మండలం పెద్దబండిరేవు గ్రామానికి చెందిన ఛాందిని అనే మహిళ గూగుల్‌లో చీరల గురించి సెర్చ్ చేస్తూ ఒక నకిలీ వెబ్‌సైట్‌లో కొనుగోలు చేసింది. అట్టి ప్రొడక్ట్ నచ్చకపోవడంతో రిటర్న్ పెట్టడానికి ఆ వెబ్‌సైట్‌లో గల కష్టమెర్ కేర్ నెంబర్‌కు ఆమె కాల్ చేయగా అమౌంట్ రిఫండ్ చేస్తామని, మేము ఒక లింక్ పంపిస్తాము అందులో మీ వివరాలు, యూపీఐ పిన్ పొందుపరచాలని చెప్పగా అట్టి మాయమాటలను నమ్మి అన్ని వివరాలను వెబ్‌సైట్‌లో నమోదు చేయగా ఆమె బ్యాంకు ఖాతా నుంచి రూ.5వేలు డెబిట్ అయ్యాయని, ఇట్టి విషయమై దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో ఆమె ఫిర్యాదు చేయగా దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా భద్రాద్రి జిల్లాలో పలు కేసుల్లో నిందితుడిగా ఉన్న బిడూర్ మహాతోను హైద్రాబాద్‌కు చెందిన సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. శనివారం దుమ్ముగూడెం పోలీసులు అతననిని భద్రాచలం కోర్టు ముందు హాజరు పరిచినట్లు తెలిపారు. సైబర్ నేరాల పట్ల విద్యార్థులు, యువత ప్రజలు అప్రమత్తంగా అవగాహన కలిగి ఉండాలని, వ్యక్తి గత బ్యాంకింగ్ వివరాలు, అపరిచితులతో పంచుకోవద్దని పోలీసులు తెలిపారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు డయల్ చేయాలని దుమ్ముగూడెం పోలీసులకు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# భక్తి శ్రద్ధలతో నిమజ్జన ఏర్పాట్లను నిర్వహించుకోవాలి

**-నిమజ్జనాలు సజావుగా సాగేలా పటిష్ట భద్రత ఏర్పాట్లు**

**-నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్**

భద్రాచలం, ప్రభాతవార్త :



గణేష్ నవరాత్రులు ముగించుకుని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భద్రాచలం వద్ద గోదావరి నదికి నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ తెలియజేశారు. శనివారం భద్రాచలం పట్టణంలోని గోదావరి నది వద్ద నిమజ్జనం జరిగే ప్రదేశాలను జిల్లా ఎస్పీ సందర్శించారు. నిమజ్జన సమయంలో ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసుల సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు. పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణంగా నిర్వహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకుని ప్రశాంతంగా నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా సహాయ సహాకారాలు అందించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేష్ నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాలు, నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేయనున్నామని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు, బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని సూచించారు. ముఖ్యంగా ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యతగా నియమ నిబంధనలను పాటిస్తూ పోలీసుల సూచనలను పాటించాలని కోరారు. చట్టానికి విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రులను ముగించుకుని ఆఖరున జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని మత సామరస్యంతో, శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో మొత్తం 1537 విగ్రహాలతో పాటుగా, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి కూడా ఎక్కువ మొత్తంలో భద్రాచలానికి నిమజ్జనానికి వస్తున్న భక్తులకు ఇలాంటి సౌకర్యాలు కలగకుండా రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. ఎస్పీ వెంట ఏఎస్పీ అంకిత్‌కుమార్ సంక్వార్, ఎస్సైలు పీ.వీ.ఎన్.రావు, విజయలక్ష్మి, భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేగేశ్న రవీంద్రరాజు, ప్రముఖ సంఘ సేవకుడు పాకాలదుర్గాప్రసాద్, తదితరులు అధికారులు ఉన్నారు.

# తన జీవితాన్నే ప్రజలకు అంకితం చేసిన మహనీయుడు ఏచూరి

## సిఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :*

సిపిఎం అఖిల భారత కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం వలన దేశం ఒక కమ్యూనిస్టు యోధుడిని కోల్పోయిందని భారత కార్మిక ఉద్యమానికి ఏచూరి మరణం తీరని లోటని సిఐటియు జిల్లా కమిటి సభ్యులు భూక్యా రమేష్ అన్నారు. స్థానిక సింగరేణి కాంట్రాక్టు కార్మికుల ప్రాంతాల్లో ఏచూరి సంతాప సభ జరిగింది. ముందుగా ఏచూరి చిత్రపటానికి సిఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సూరం ఐలయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ మాట్లాడుతూ.. విద్యార్థి దశలోనే వామపక్ష భావజాలానికి ఆకర్షితులై తన తుది శ్వాస విడిచే వరకు ఎర్రజెడా నీడలో పయనించడమే కాకుండా కార్మిక వర్గ పోరాటాలకు బాసటగా నిలుస్తూ చట్ట సభల్లో కార్మిక హక్కుల కోసం పని గంటల కోసం, కనీస వేతన ఒప్పందాలలో చట్టంలో ఉన్న లోసుగులను బహిర్గతం చేసి, కార్మికుల శ్రమను, గౌరవించి పనికి తగ్గ వేతన సవరణ చేయాలని పార్లమెంట్‌లో గొంతెత్తి చాటిన మహనీయుడు అని అన్నారు. కేవలం జాతీయ నాయకుడిగానే కాకుండా అంతర్జాతీయంగా జరిగే పరిణామాల్లో జోక్యం చేసుకొని అంతర్జాతీయ కమ్యూనిస్టుగా కూడా ఏచూరి పేరు సంపాదించారని అన్నారు. పార్లమెంటు సభ్యుడిగా తన సమయం అంతా దేశం ఎదుర్కొంటున్న సమస్యలు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజా గొంతుకగా రాజ్యసభలో నిలిచారని అన్నారు. నేటి వామపక్ష మేధావిగా ఎన్నో సమస్యలకు పరిష్కారం మార్గాలు చూపగల సామర్థ్యం ఉన్న గొప్ప కమ్యూనిస్టు నాయకుడనీ అన్నారు. బిజెపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా లౌకిక పార్టీలను ఏకం చేసి బిజెపిని ఒంటరిపాటి చేయడంలో కామ్రేడ్ ఏచూరి కీలక పాత్ర పోషించి ఈ దేశానికి లౌకిక ప్రజాస్వామ్యం యొక్క ప్రాధాన్యత ఏమిటో చట్టసభల ద్వారా తన వానిని వినిపించిన గొప్ప మేధావి దార్శినికుడు ఏచూరి అని అన్నారు. మార్క్సిస్టు మేధావిగా సిపిఎం మాత్రమే కాకుండా ఇతర రాజకీయ పార్టీలలో కూడా అలాంటి గౌరవాన్ని కామ్రేడ్ ఇతర రాజకీయ పార్టీలలో కూడా అలాంటి గౌరవాన్ని కామ్రేడ్ పొందాడని అన్నారు. దేశం ఒక మార్క్సిస్టు మేధావిని పోరాట యోధున్ని కోల్పోయిందని వారు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా చేసే ప్రయత్నం చేస్తున్న బిజెపి విధానాలపై సమర శంఖం ఊదాలని కార్మిక పోరాటాలను పదును ఎక్కించాలని పిలుపునిచ్చిన మహోన్నత వ్యక్తి నాయకుడు కామ్రేడ్ ఏచూరి అని అన్నారు. వారి ఆశయ సాధన కోసం కార్మికుల హక్కులు కాపాడటం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు గుగులోత్ సక్రమ్, బాబురావు, భంగిలాల్ సిఐటియూ జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, వి.జాకబ్, స్టాలిన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## వరదలతో ప్రాణనష్టం జరగకుండా జిల్లా కలెక్టర్, ఎస్పీ తీసుకున్న చర్యలు భేష్

### జిల్లా అధికార యంత్రాంగం స్పందించిన తీరు అభినందనీయం

### ఇదే స్ఫూర్తితో ప్రజలకు మరింత సేవలు అందించాలి

### ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

*కొత్తగూడెం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :*

ఇటీవల జిల్లాలో కురిసిన వర్షాలకు ఆస్థి, ప్రాణ నష్టం జరకుండా జిల్లా అధికార యంత్రాంగం స్పందించిన తీరు అభినందనీయమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతవారంలో కురిసిన వర్షాలకు ధ్వంసమైన ప్రధాన, అంతర్గత రోడ్లు, కల్వర్టులు, చెరువులు యుద్ధ ప్రాతిపదికన పునరుద్దరించడంలో, మండల స్థాయి అధికారులను, వివిధ



శాఖల జిల్లా అధికారులను అప్రమత్తం చేయడంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సఫలమయ్యారని, కొద్దిరోజుల్లోనే పరిస్థితిని యధాస్థితికి తీసుకురావడంలో కృషి చేశారన్నారు. పాల్వంచ మండలం దంతెలబోరు గ్రామం రెండుసార్లు ముంపుకు గురై గ్రామీణ ప్రజలు జలదిగ్బంధంలో చిక్కున్న పరిస్థితిలో జిల్లా కలెక్టర్ జితేష్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేయడం, సమన్వయంతో అదికార యంత్రాంగం పనిచేయడం వల్లే నష్టాన్ని నివారించగలిగామని పేర్కొన్నారు. భారీ వర్షాలు, వరదల వల్ల ఇబ్బంది కలగకుండా జిల్లా కలెక్టర్, ఎస్పీ తీసుకున్న జాగ్రత్తలు ప్రజలకు మేలు చేశాయని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో తమ సేవలను కొనసాగించాలని కూనంనేని ఆకాంక్షించారు.

## ఆరో వార్డులో మెడికల్ క్యాంప్ ప్రారంభించిన చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి

### వ్యాధులు వ్యాప్తి చెందకుండా మెడికల్ క్యాంప్

*కొత్తగూడెం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :*

మున్సిపాలిటీ రామవరం ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ ఆరో వార్డు చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి మదర్ వార్డ్‌లో సీజన్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యల్లో భాగంగా రామవరం యుపిహెచ్‌సి డాక్టర్ ఈ.రాము మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి పాల్గొని మెడికల్ క్యాంపును ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ..ముందస్తు చర్యల్లో భాగంగా వాధ్యులు వ్యాప్తి చెందకుండా ఆరో వార్డు ప్రజలకు ఎటువంటి అనారోగ్యాలు రాకుండా ముందస్తు చర్యల్లో భాగంగానే ఈ హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగిందని ప్రతి ఒక్కరు మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోని ఆరోగ్యాలను కాపాడుకోవాలని వారన్నారు. ఈ హెల్త్ క్యాంపులో బిపి, షుగర్, డెంగ్యూ, మలేరియూ టెస్టులు రాపిడ్ కిట్టు ద్వారా పరీక్షలు చేసి రిపోర్టు ఆధారంగా తగిన మందులు అందజేయడం జరిగింది. ఈసందర్భంగా డాక్టర్ రాము మాట్లాడుతూ రామవరం చుట్టుప్రక్కల ప్రజలకు ఎటువంటి ఒళ్ళునొప్పులు అనారోగ్యంగా అనిపించిన వెంటనే ఆశ వర్కర్లను సంప్రదించాలని వారి సూచనలతో యుపిహెచ్‌సికి వచ్చి డాక్టర్ సలహాలు సూచనలు తీసుకొని ఆరోగ్యాలను కాపాడుకోవాలని వారన్నారు. అనంతరం పీహెచ్‌ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. మెడికల్ క్యాంపులో శనివారం 81 మంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవడం అనంతరం డాక్టర్ సూచనలు సలహాలు ఇచ్చి వారి జబ్బులకు తగ్గ మందులు వారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాము యుపిహెచ్‌సి రామవరం మెడికల్ ఆఫీసర్, కే.రాజేశ్వరి, కవిత ఏఎన్ఎం, శిరీష మెప్మా ఆర్పి, నాగమణి, రాధిక ఏడబ్ల్యుటిఎస్, ఆశాలు భవాని, రాజమణి, ఆయాలు సరిత, రాణి, సుజాత, నిర్మల, సుదర్శన్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## సత్యనారాయణ స్వామివారి వ్రత పూజలు

*పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త):*

వర్తక సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న నవరాత్రుల విఘ్నేశ్వరుని పందిరి వద్ద శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతములు జరిగినవి, ఈ పూజలలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. అలాగే మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఎంవైఎఫ్ మహాత్మా గాంధీ యూత్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నవరాత్రి మహోత్సవములు ప్రతిరోజూ కూడా అంగరంగ వైభవంగా జరిగాయి. అందులో భాగంగా శనివారం అన్న ప్రసాదం ప్రారంభించడానికి ముఖ్యఅతిధిగా వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్‌ని ఆహ్వానించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం ఉత్సవ కమిటీ అధ్యక్షులు చలవాది ప్రకాష్, మహిళా అధ్యక్షురాలు పెండ్యాల రోజాలక్ష్మి, ఉత్సవ కమిటీ సెక్రటరీ గూడెపు శ్రీనివాస్, బచ్చు శ్రీనివాస్, కొప్పరపు రాము, పసుమర్తి మౌనిక, మహాత్మా గాంధీ యూత్ ఫౌండేసన్ సభ్యులు బండి సురేష్, వంకదార ఇందిరా తదితరులు పాల్గొన్నారు.






## నేడు గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూజాసామాగ్రి పంపిణీ

### కమిటీ అధ్యక్షుడు రంగాకిరణ్

*కొత్తగూడెం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :*

ఈ నెల 17వ తేదీన నిమజ్జన కార్యక్రమం పెద్ద ఎత్తున జరగనున్న నేపథ్యంలో కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన మండపాలకు గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూజా సామాగ్రి పంపిణీ చేయనున్నట్లు అధ్యక్షుడు రంగా కిరణ్ తెలిపారు. ఈ మేరకు మీడియాకు విడుదల చేసిన ఒక ప్రజటనలో ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం పట్టణంలోని భజన మందిరం సమీపంలో ఉన్న వివేకానంద స్కూల్‌లో పూజా ద్రవ్య సామాగ్రి ఉచితంగా అందిస్తామని, ఈ అవకాశాన్ని మండప నిర్వహకులు వినియోగించుకోవాలని సూచించారు. తొమ్మిది రోజులు నవరాత్రులు ఘనంగా ముగించుకొని అనంతరం పద్మనాభ చతుర్ధశి రోజు 17వ తేదీన



గణనాథుడు నిమజ్జనం జరుపుకుంటాడని వివరించారు. ఆ రోజూ సాయంత్రం 3.00 గం॥లకు ప్రకాశం స్టేడియంలో ప్రత్యేక పూజా కార్యక్రమం ఉంటుందని, జిల్లా ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీలు నాయకులు, ప్రముఖులు పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. అనంతరం సూపర్ బజార్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన భారీ వేదిక వద్ద జిల్లాతో పాటు రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే వినాయక్ విగ్రహాలకు తుది వీడ్కోలు పలకనున్నట్లు చెప్పారు. కుల, మత, పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి దారా రమేష్, గౌరవ అధ్యక్షులు వందనపు శ్రీధర్, ఉపాధ్యక్షులు లక్ష్మణ్, కూర శ్రీధర్, భజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ మెరుగు చింటూ, ముచ్చకొర్తి కిరణ్, పులిగటి వెంకటేశ్వర్లు, కూసన సాగర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ అకౌంట్స్ కమిటీ పిఎసి మెంబర్‌గా ఎమ్మెల్యే

*లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :*

పబ్లిక్ అకౌంట్స్ కమిటి పిఎసి మెంబర్‌గా ఎన్నికైన కొత్తగూడెం



శాసనసభ్యులు శ్రీకూనంనేని సాబశివరావుని ఈరోజు కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం శాలువాతో సన్మానించిన సూపరెండెంట్ ఆఫ్ ఇంజనీర్ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, లైజన్ ఆఫీసర్ కలవల చంద్రశేఖర్, ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబిర్ పాషా, వంగ వెంకట్ మద్దెల శివకుమార్, లగడపాటి రమేష్, చాంద్ తదితరులు పాల్గొన్నారు.

# మురుగుకాలువ పనులు అడ్డుకున్న బాధిత కుటుంబాలు

చంద్రుగొండ, సెప్టెంబర్ 14, (ప్రభాతవార్త) :
చంద్రుగొండలో మురుగు కాలువ పనులను ప్రారంభించేందుకు జేసీబీతో



రావటంతో శనివారం బాధిత కుటుంబ సభ్యులు అడ్డుకున్నారు. గ్రామంలో పనులు ప్రారంభించాలని రావటంతో ప్రధాన సెంటర్ నుంచి పనులు నరపారంభించాలని అడ్డుకున్నారు. ప్రధాన సెంటర్ సమీపంలో పనులు ప్రారంభించాలని కొలతలు పెద్దుండగా తమకు నోటీలుసు పనులు ప్రారంభించాలని ర.భ.శాఖ ఏఈ లఖన్ నాయక్‌ని కోరారు. దీంతో పనులు ప్రారంభించలేదు నోటీసులు ఇచ్చి పనులు ప్రారంభించాలని కోరటంతో పనులు ప్రారంభించలేదని ఏఈ లఖన్ నాయక్ తెలిపారు.

# పంట ధ్వంసం చేశారని రైతు ఆరోపణ

చందుగొండ, సెప్టెంబర్ 14, (ప్రభాతవార్త) :
చంద్రుగొండ మండలం, పోకలగూడెం పంచాయితీ, బాల్యతండా గ్రామానికి చెందిన భూక్యా మిట్టు తన పోడుభూమిలో పత్తి పంట సాగు చేసుకుంటే శనివారం తెల్లవారుజామున అటవీశాఖ సిబ్బంది వచ్చి



అక్రమంగా పీకేశారని ఆరోపించారు. ఈ విషయపై చంద్రుగొండ రేంజర్ ఎల్లయ్యని వివరణ కోరగా అక్రమంగా పోడు నరికి పత్తి పంట సాగు చేశాడని చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన పోడు భూమి పక్కనే అటవీ ప్రాంతం ఉండటంతో అక్రమంగా పోడు నరికి పంట సాగు చేస్తున్నాడని తెలిపారు. పలుసార్లు ఆరైతుకు చెప్పినా వినటం లేదని తమ సిబ్బందిని బెదిరించి అక్రమంగా పోడు నరుకుతున్నాడని చెప్పారు. తనకు ఇచ్చిన భూమి కాకుండా అదనంగా పోడునరికి సాగు చేస్తుండటంతో తమ అటవీ ప్రాంతం భూమిని ప్లాంటేషన్ చేసేందుకు శుభ్రం చేయించామన్నారు. అతని వద్ద ఉన్న పట్టాదారు పాసుపుస్తకం తీసుకొని తన కార్యక్రమానికి వచ్చి చూపించాలని ఆయన కోరారు ఏ రైతు భూమిలోకి వెళ్లి పంట ధ్వంసం చేయలేదని వివరణ ఇచ్చారు.

# విఘ్నేశ్వరుని దర్శించి ప్రత్యేక పూజలు

## -రేషన్ డీలర్ల జిల్లా కోశాధికారి బానోత్ బాలు కుటుంబ సభ్యులు

మంచుపల్లి (ప్రభాతవార్త):
నవరాత్రులలో భాగంగా మండల పరిధిలోని రుద్రంపూర్ తండా గ్రామంలో కొలువై ఉన్న సిద్ధి విఘ్నేశ్వర స్వామి మండపాన్ని జిల్లా రేషన్ డీలర్ల కోశాధికారి బానోత్ బాబు కుటుంబ సమేతంగా సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ.. కుల మతాలతీతంగా నవరాత్రులు జరుపుకోవడం ఐకమత్యానికి, స్నేహభావానికి నిదర్శనమని ఆయన అన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు వంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాలు కుటుంబ సభ్యులు, మండప నిర్వాహకులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాల భారిన పడకుండా ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి.

## ఎస్పీ రోహిత్‌రాజు

కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 14, (ప్రభాతవార్త) :
సైబర్ నేరాల భారిన పడకుండా ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పైన నూతనంగా ఏర్పాటుచేసిన ఈ సైబర్ క్రైమ్స్ కో ఆర్డినేషన్ సెంటర్ను ఆయన ప్రారంభించారు. దీని ద్వారా జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల భారిన పడిన వారికి అండగా ఉంటూ, బాధితులు కోల్పోయిన నగదును తిరిగి వారు పొందే విధంగా సహాయం చేయడంలో తోడ్పడుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు. సైబర్ నేరాల భారిన పడిన వారికి సహాయ న ఎ ా కా ా ల ం అందించేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో ఒక్కొక్కరు చొప్పున 28 మంది సైబర్ వారియర్స్ ను కూడా కేటాయించడం జరిగిందని తెలియజేశారు. సైబర్ నేరగాళ్ల ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఎత్తులతో అమాయక ప్రజల డబ్బును వారి అకౌంట్ల నుండి కాజేస్తున్నారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ క్రైమ్స్ పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తూ అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల పరిష్కారానికి ఈ సైబర్ క్రైమ్స్ కో ఆర్డినేషన్ సెంటర్ కృషి చేస్తుందని తెలిపారు. కావున జిల్లా ప్రజలు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండేందుకు జిల్లా పోలీస్ శాఖ తరుపున అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నిరంతరం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. సైబర్ నేరాల భారిన పడి నగదు కోల్పోయిన వారు వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్ 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేస్తే సైబర్ నేరగాళ్ల బ్యాంక్ అకౌంట్లను ఫ్రీజ్ చేసి బాధితులు తిరిగి తమ నగదును పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. సైబర్ నేరానికి గురైనట్లు ఎంత త్వరగా గ్రహించి ఫిర్యాదు చేయగలిగితే (గోల్డెన్ అవర్లో) అంత త్వరగా కోల్పోయిన నగదును కాపాడుకోవచ్చని తెలిపారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల బారిన పడిన బాధితుల నుండి అందుకున్న ఫిర్యాదుల మేరకు 265 కేసులను నమోదు చేయడమైనది. రూ. 2,61,62,175/- (రెండు కోట్ల అరవై ఒక్క లక్షల అరవై రెండువేల నూట డెబ్బై ఐదు) రూపాయలను సైబర్ నేరగాళ్ల అకౌంట్ల నుండి తిరిగి బాధితులకు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో పాటు పాల్గొన్న అధికారులు చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్ ఐపిఎస్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు నాగరాజు, శ్రీనివాస్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్, 1 టౌన్ సిఐ కరుణాకర్, 2 టౌన్ సిఐ రమేష్ మరియు కొత్తగూడెం సబ్ డివిజన్ పరిధిలోని ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.








# ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం జరుపుకోవాలి

జూలూరుపాడు, సెప్టెంబర్ 14, (ప్రభాతవార్త) :
ఈనెల 15, 16, 17వ తేదీలలో జరుగు గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై రాణా ప్రతాప్ పేర్కొన్నారు. నిమజ్జనం సందర్భంగా ఎవరు డీజే సౌండ్ వాడకూడదని డిజే పెట్టినట్లు సమాచారం వచ్చినట్లయితే వెంటనే డీజే పై గౌరవ హైకోర్టు ఆదేశానుసారంగా కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. భక్తి శ్రద్ధలతో నవరాత్రులు జరుపుకోవాలని ఎవరైనా తాగి గొడవలు జరిగేలా ప్రవర్తిస్తే చట్టరిత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరిగేలా ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని ఆయన పేర్కొన్నారు.



# నియమాలకు కట్టుబడి జీవితం గడపాలి

ములకలపల్లి, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త):
మానవ జీవితం సుఖసంతోషాలతో సాగాలంటే మనిషి దైవం నిర్దేశించిన కట్టుబాట్లు, నియమాలను అనుసరించాలని జమాతే ఇస్లామీహింద్ రాష్ట్ర కార్యదర్శి నయీముద్దీన్ అహ్మద్ అన్నారు. శనివారం మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో చాలామంది విలువల్ని విస్మరించి ఇష్టానుసారం జీవించడం వల్లనే అనేక దుర్మార్గాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. సృష్టిలో ప్రతి జీవి తనకు నిర్దేశించబడిన నియమానుసారం మనుగడ సాగిస్తూ



ప్రశాంతంగా జీవిస్తుంటే ఒక్క మానవుడే కట్టుబాట్లు, నియమాలను కాదని ఇష్టానుసారం జీవితం గడుపుతూ అశాంతికి లోనవు తున్నా దన్నారు. ప్రతీ ఒక్కరూ నేను నా కుటుంబం అని మాత్రమే ఆలోచిస్తున్నారు తప్ప నా సోదరుడు, నా ఇరుగు పొరుగు పరిస్థితి తులే మిటి, సమాజం పట్ల మన బాధ్యత ఏమిటి అని ఆలోచించడం లేదన్నారు. ఇటీవల భారీ వర్షాలతో అనేక కుటుంబాలు అతలాకుతలం అయ్యాయని అలాంటి వారికి సహాయం అందించడం మన బాధ్యత అని అన్నారు. జీవితంలో శాంతి, శుభం కావాలంటే ప్రకృతిని ప్రేమించాలని, ప్రేమ, దయ, కరుణ, పరోపకారం లాంటి సుగుణాలను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎండి ఉస్మాన్‌ఖాన్, షారుఖ్ యజ్దానీ, తాజుద్దీన్, పర్వీన్ ముస్తఫా, జరీనా, ఫర్హానా, తస్లీం, రహీమున్నీసా, జబ్బార్, షరీఫ్, ముజఫర్, మూర్తుజా, జాఫర్, జమీర్, జమాల్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

# కూనంనేని ప్రత్యేక కృషితో చెరువులకు మహర్దశ

## -సింగభూపాలెం చెరువు అభివృద్ధి, సుందరీకరణకు రూ.8.50 కోట్లు మంజూరు

## -చింతల చెరువు ఆధునీకరణకు మరో రూ.కోటి మంజూరు

కొత్తగూడెం-సుజాతనగర్, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త):
కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక కృషితో నియోజకవర్గంలోని రెండు చెరువులకు అభివృద్ధి నిధులు మంజూరైయ్యాయి. గతపాలకుల నిర్లక్ష్యంతో ఎలాంటి అభివృద్ధికి నోచుకోక శిథిలమై కృంగిపోయి ప్రమాదకర పరిస్థితికి చేరిన సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెం చెరువు ప్రాజెక్టుకు అభివృద్ధికి, అదేవిధంగా చుంచుపల్లి మండలంలోని చింతల చెరువు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని, ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రిని పలుమార్లు సంప్రదించి వత్తిడి చేసి ఫలితంగా వెతికి నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. ఇందుకు సంబంధించిన వివరాలను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శనివారం వెల్లడించారు. సింగభూపాలెం చెరువు ప్రాజెక్టు కట్ట అభివృద్ధితోపాటు సుందరీకరణ చేపట్టి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు రూ.8.50కోట్లు, అదేవిధంగా చుంచుపల్లి మండలంలోని చింతలచెరువు ఆధునీకరణ, కట్ట అభివృద్ధికి రూ.కోటి మంజూరి లభించిందని కూనంనేని తెలిపారు. ఈ నిధులతో



త్వరలో పనులు ప్రారంభం అవుతాయని, ఫలితంగా సింగభూపాలెం చెరువు నీటి వృదా అరికట్టడమే కాకుండా నీటి సామర్థ్యం పెరిగి చెరువు పరివాహక రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. సుందరీకరణతో పర్యాటక కేంద్రంగా మారితే ఈ ప్రాంతం అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. అదేవిధంగా చుంచుపల్లి మండలం చింతల చెరువుతో ప్రతియేటా సమీప ప్రాంతాలకు ముంపుకు గురి అవుతున్నాయని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కూనంనేని తెలిపారు.

## స్వామివారికి సర్వాంగాభిషేకాలు

ఎర్రుపాలెం, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:

తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలోఎ శనివారం స్వామివారికి సర్వాం



గాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ముత్యాల కవచ అలంకారంలో స్వామివారికి దర్శనమిచ్చారు. పలు గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆతర్వాత 500మంది భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో కొత్తూరు జగన్మోహన్‌రావు, వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహోత్తరమైనది సాయుధ పోరాటం

### సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు

బోనకల్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో చిరునోములోని రావెళ్ల జానకీ రామయ్య స్మారక స్థూపానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం గోవిందాపురంలో తమ్మారపు గోవింద స్మారక స్థూపం వద్ద, అమరులు భద్రయ్య స్థూపాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. గోవిందాపురం ఎల్‌లో నిర్వహించిన బహిరంగ సభలో



బాగం మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మహోత్తర పోరాటమని, బిజెపి చరిత్రను వక్రీకరించి ముస్లింలకు, హిందువులకు జరిగిన పోరాటంగా చిత్రీకరిస్తుందని దుయ్యబట్టారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గోవిందాపురం ఎల్‌లో ప్రతి కుటుంబానికి మండలంలో ప్రతిఊరుతో ఘనమైన చరిత్ర ఉందన్నారు. ఎందరో అమరవీరులకు గోవిందాపురం పుట్టినిల్లుగా మారిందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ ఎస్‌కె.మౌలానాలు మాట్లాడుతూ రైతులు సాగించిన పోరాటం గురించి వివరించారు. అనంతరం లక్ష్మీపురంలో చిట్టూరి వీరయ్య స్మారక స్థూపానికి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, ఎర్రబాబు, ఆజ్మీరా రామ్మూర్తి, శింగు నర్సింహారావు, తాటి వెంకటేశ్వర్లు, తోట రామాంజనేయులు, యంగల ఆనందరావు, తూము రోషన్‌కుమార్, తాటి నిర్మల, ఏనుగు గాంధీ, కోటి కళావతి, ఏపూరి లతాదేవి, సీతామహాలక్ష్మి, పగడాల మల్లేష్, నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ, జక్కుల రామారావు, ఆకెన పవన్, సిపిఎం నాయకులు ఏడునూతల మాజీ ఎంపిటిసి జొన్నలగడ్డ సునీత, ప్రజానాట్యమండలి నాయకులు దాసరి రాము, తదితరులు పాల్గొన్నారు.





## ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీ

### స్టాక్, రిజిస్టర్లు పరిశీలించిన వ్యవసాయ జిల్లా అధికారి డి.పుల్లయ్య

బోనకల్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

మండల పరిధిలోని ఎరువుల దుకాణాలను వ్యవసాయ జిల్లా అధికారి డి.పుల్లయ్య శనివారం తనిఖీ చేశారు. ఎరువుల నిల్వల గురించి



తెలుసుకుని రిజిస్టర్లు తనిఖీ చేశారు. మండలంలో ప్రతి ఒక్క ఎరువుల డీలర పాస్ మిషన్‌లో రైతుల వివరాలు నమోదు చేసిన తర్వాత మాత్రమే రైతులకు ఎరువులు అందజేయాలన్నారు. స్టాక్ రిజిస్టర్‌లో (యూరియా, డిఏపి, సంకీర్ణ ఎరువులు) కొనుగోలు అమ్మకం వివరాలు ప్రతిరోజు తప్పకుండా నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కొండూరి విజయ భాస్కర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి నాగినేని నాగసాయి పాల్గొన్నారు.

## హేమంతరావు సాయుధపోరాటస్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు చేపట్టాలి

### సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు

చింతకాని,సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :

నైజాం నిరంకుశపాలన అంతం కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటస్ఫూర్తిగా ప్రభుత్వ వ్యతిరేక ప్రజా ఉద్యమాలు చేపట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు భాగం హేమంతరావు పిలుపునిచ్చారు తెలంగాణ 76వ విలీన దినోత్సవాన్ని పురస్కరించుకుని చింతకాని మండలం ప్రొద్దుటూరులో తెలంగాణ సాయుధ పోరాట యోధులు తాళ్ళపల్లి రాములునూపం వద్ద వారోత్సవాల్ని ఆయన ప్రారంభించారు. తొలత జెండా ఆవిష్కరించిన భాగం అవరవీరులకఉ నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ నాటి మహత్తర పోరాటాన్ని బీజేపీ హైజాక్ చేసేందుకు యత్నిస్తుందని, రాచరికానికి నిర్భాంధానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాన్ని ముస్లిం రాజు పై హిందువులు చేసిన పోరాటంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తుండాన్నారు. సాయుధపోరాటంతో నిజాం రాజుకు వ్యతిరేకంగా పోరాడిన వారితో అన్ని వర్గాల వారు ప్రాణత్యాగం చేశారని బీజేపీ, ఎంబఎం గుర్తుంచుకోవాలన్నారు. కమ్యూనిస్టులు చేసిన వీరోచిత పోరాటలను తట్టుకోలేకే నైజం రాజు హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన సెప్టెంబర్ 17 అని సాయుధపోరాటానికి పిలుపు ఇచ్చిన రోజని పేర్కొన్నారు. నాడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో జమిందార్లు, నిజాం నిరంకుశపాలనకు ఎదురొడ్డి సుమారు పది లక్షల ఎకరాలు భూమిని షేడలకు పంచిన ఘనత కమ్యూనిస్టులడే అన్నారు నిజాం నిరంకుశపాలనలో మాతృభాషలో విద్యాభోదన నిషేదం, వెట్టిచాకిరి, నిరుద్యోగం, నిరక్ష్యరాస్యత వారిద్య్రం ప్రజలను పట్టి పీడించాయని, అలాంటి పరిస్థితులే ప్రస్తుతం కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్నాయన్నారు. సాయుధ పోరాట అమరులు ఆశించిన లక్ష్యాల సాధన దిశగా ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పాటు ప్రసాద్ జిల్లా కార్యవర్గ సభ్యులువిహారి రవీంద్రబాబు, జుమ్ముల జితేండర్రెడ్డి, తాటి వెంకటేశన్వర్లుసింగు నర్సింహారావు, కోట రామాంజనేయులఉ ఎర్ర బాబు, పోటు కళావతి, లతాదేవి శివరామకృష్ణ, పగడాల మల్లేష్ జిల్లా కౌన్సిల్సభ్యులు ఏనుగు గాంధీ, పగిడిపల్లి విను, కూచిపుడి రవి, మండల కార్యదర్శి పావులూరి మల్లిఖార్జునరావు ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, నాయకులు తాళ్ళపల్లి అజయ్ తుళ్ళూరి రంగయ్య పాల్గొన్నారు.






## వ్యాసరచనలో శ్రీ ఆదర్శ విద్యార్థుల ప్రతిభ

చింతకాని, సెప్టెంబర్ 14,, ప్రభాతవార్త :

టాటా సంస్థ నిర్వహించిన వ్యాసరచన పోటిల్లో నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయం విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. టాటా బిల్డింగ్ ఇండియా సంస్థ విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహించేందుకు స్మార్ట్



ఇండియా నిర్మాణంలో యువత పాత్ర అనే అంశం ఎపై దేశవ్యాప్తంగా పలు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వ్యాసరచన పోటిలు ఇటీవల నిర్వహించే ఈ పోటీల్లో సీనియర్స్ విభాగంలో నాగులవంచ శ్రీ ఆదర్శవిద్యాలయం విద్యార్థులు గుంటి గణేష్ 10వ తరగతి దూబ నందిని, బైరు సాయి పూజలు ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. జూనియర్స్ విభాగంలో 8వ తరగతి చదువుతున్న కొదమ సింహం శ్రీహర్ష నున్నారుషితలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు పాఠశాలలలో శనివారం జరిగిన కార్యక్రమంలో టాటా సంస్థ ప్రతినిధులు తుమ్మారపు భార్గమ్, సోమిరెడ్డిలు విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్, ప్రిన్సిపల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు గంగుల ప్రశాంతి, బోళ్ళ రేణుక, గోపీచంద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాల్లో టౌన్ ఎస్ఐ సంధ్య

మధిర సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :



మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి శివాలయంలో విద్యార్థి సంఘం యూత్ నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాల సందర్భంగా శనివారం టౌన్ ఎస్ఐ ముఖ్య అతిథిగా హాజరై ఊరేగింపును ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథి టౌన్ ఎస్ఐ సంధ్య ని విద్యాలయ సంఘ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మల్లు నందిని

మధిర సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :

సిరిపురం గ్రామంలో మాజీ ఎంపీటీసి నంద్రు విజయరావు కుమారి మనవడు అన్నప్రాసన వేడుకకు శనివారం డిప్యూటి సిఎం మల్లు భట్టివిక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ ఛైర్మన్ మల్లు నందినివిక్రమార్క హాజరై చిరంజీవి అవియుక్త్ ను ఆశీర్వదించారు. వారి వెంట వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.



# పండుటాకుల్లై రాలిపోతున్నా పట్టించుకోని అధికారులు

**-వెట్టి చాకిరితో బతుకులు సాగిస్తున్న పార్టుటైమ్ స్వీపర్‌లు**

**-పేరుకు పార్టుటైమ్..చేసేది ఫుల్‌టైమ్ జాబ్**

**-ఆంధ్రలో పార్టుటైమ్ స్వీపర్‌లకు 'మోక్షం'- తెలంగాణాలో 'కన్నీళ్ళు'**

**-బుట్టదాఖలైన హైపవర్ కమిటి నివేదిక**



**నేలకొండపల్లి, ప్రభాతవార్త:**

పండుటాకుల్లై రాలి పోతున్నా పర్మినెంట్‌కు నోచుకోని బతుకులు వారివి, వెట్టిచాకిరితో బతుకులు సాగిస్తున్న బడుగు జీవులు వారు, బతికున్నంత కాలంలో నైనా తమ ఉద్యోగాలు క్రమబద్దీకరణ జరిగేనా అని ఆశతో ఎదురు చూస్తున్న పార్టుటైమ్ స్వీపర్‌లు వారు. తమ ఉద్యోగాలను ఎప్పుడు పర్మినెంట్ చేస్తారో తెలియదు, అసలు పాలకులకు, అధికారులకు తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలనే ఆలోచన ఉందా అనే ప్రశ్నలు వారి మదిలో తలెత్తుతున్నాయి. ఎన్నాళ్ళీ వెట్టి చాకిరీ జీవితాలు అని వారు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు రాకముందే వారు ఉదయం తెల్లవారుతూనే ప్రభుత్వ పాఠశాల గేట్ల తాళ్ళాలు తెరిచి పాఠశాలను అంతా పరిశుభ్రం చేస్తారు, వారే పర్మినెంట్‌కు నోచుకోని పార్టులైమ్ స్కూల్ స్వీపర్‌లు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాల ముగిసేంత వరకు వారు విధులు నిర్వహిస్తూనే ఉంటారు. పేరుకే పార్టుటైమ్ స్వీపర్‌లు, కానీ ఫుల్‌టైమ్‌గా పని చేస్తున్నారు. ఏళ్ళకు ఏళ్ళు గడుస్తున్నా, వయస్సు మీరుతున్నా నేటి వరకు పార్టుటైమ్ స్వీపర్‌లుగా పని చేస్తున్న వారికి ఉద్యోగాలు పర్మినెంట్‌కు నోచుకోలేదు. చాలీచాలని జీతంతో ఇబ్బందులు పడుతూ బతుకుబండిని నెట్టుకొస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో దశాబ్దాలుగా పని చేస్తున్న పార్టుటైమ్ స్వీపర్‌ల దయనీయ పరిస్థితి ఇది. సాధించుకున్న తెలంగాణ స్వరాష్ట్రంలో ప్రభుత్వాలు, పాలకులు మారినా ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న పార్టుటైమ్ స్వీపర్‌ల దుస్థితిలో ఏమాత్రం మార్పు లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నప్పటి పరిస్థితినే ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతోంది. ఇదేనా మేము కలలు కన్న తెలంగాణ స్వరాష్ట్రం అని వారు ఆవేదన చెందుతున్నారు. స్వరాష్ట్రంట వస్తే తమ జీవితాలు మెరుగు పడతాయని ఆశించిన పార్టుటైమ్ స్వీపర్‌లకు 'కన్నీళ్ళే' మిగిలాయి. తెలంగాణ స్వరాష్ట్రం సాధించిన తర్వాత కూడా పాలక ప్రభుత్వాలు పార్టుటైమ్ స్వీపర్‌ల గోడు పట్టించుకోక పోవడం అత్యంత బాధాకరం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1982లో ప్రభుత్వ పాఠశాలల నందు పార్టుటైమ్ స్వీపర్‌లుగా నియామకమైనప్పటికి 1994లో ప్రస్తుత విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న పార్టుటైమ్ స్వీపర్‌లను అక్కడి రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ చేసారు. కానీ తెంగాణ రాష్ట్రంలో ఉన్న పార్టుటైమ్ స్వీపర్‌లకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినా ఇప్పటి వరకు స్వీపర్ ఉద్యోగాలు పర్మినెంట్‌కు నోచుకోలేదు. ప్రభుత్వ పాఠశాలలో పార్టుటైమ్ స్వీపర్‌ల నియామకం జరిగిన తొలిరోజులలో రూ.12లు వేతనంతో ప్రారంభమైందని తెల్సింది. ఆతర్వాత 1982లో రూ.150ల జీతం వచ్చేది. జీతం అతి తక్కువైనా ఎప్పటికైనా ప్రభుత్వ పాఠశాలల్లో ఉద్యోగం పర్మినెంట్ అయితే జీతం పెరుగుతుందనే ఆశతో పార్టుటైమ్ స్వీపర్‌లుగా పని చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 4వేల మంది పార్టుటైమ్ స్వీపర్‌లుగా పని చేస్తున్నారు. తొలినాళ్ళల్లో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా దాదాపు 250 మంది పార్టుటైమ్ స్వీపర్‌లుగా ఉన్నప్పటికి వీరిలో పలు కారణాలతో కొంత మందిని తొలగించగా, మరి కొందరు అనారోగ్యంతో మృతి చెందారు. కాగా ప్రస్తుతం ఖమ్మం జిల్లా వ్యాప్తంగా కేవలం 40మంది మాత్రమే పార్టుటైమ్ స్వీపర్‌లుగా పని చేస్తున్నారు. వేతనాలు పెంచాలని, ఉద్యోగాలను క్రమబద్దీకరించాలని పార్టుటైమ్ స్వీపర్‌లు చేసిన ఆంధోళనల ఫలితంగా 1992లో అప్పటి ప్రభుత్వం ఏవిఎస్ రెడ్డి ఆధ్వర్యంలో హైపవర్ కమిటిని నియమించింది. ఈ కమిటి పార్టుటైమ్ స్వీపర్‌ల క్రమబద్దీకరణకు అనుకూలంగా నివేదికను ప్రభుత్వానికి అందచేసింది. స్వీపర్‌లకు వేతనాన్ని స్థిరీకరించి టైమ్‌స్కేల్ ఇవ్వాలని ఆనివేదికలో పేర్కొంది. కానీ ఆఉత్తర్వులు బుట్టదాఖలు అవ్వడంతో పార్టుటైమ్ స్వీపర్‌లు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో ఈ విషయంలో ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆధేశించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జీవో 212 ద్వారా 1994లో ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పార్టుటైమ్ స్వీపర్‌లు ఎంతో ఆనందపడ్డారు. తమ కష్టాలు గట్టెక్కినట్టె అని ఆనందంతో సంబరాలు చేసుకున్నారు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో పని చేసే పార్టుటైమ్ స్వీపర్‌లను అక్కడి ప్రభుత్వం పర్మినెంట్ చేయగా, తెలంగాణాలో మాత్రం పార్టుటైమ్ స్వీపర్‌ల బతుకులలో ఏమాత్రం మారు ్ప లేకుండా పోయింది. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. తర్వాత తమ సమస్యలను పరిష్కరించాలని 2007లో పార్టుటైమ్ స్వీపర్‌లు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించి అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి తమ గోడు వెళ్ళ బోసుకున్నారు. మానవ హక్కుల సంఘాన్ని సైతం ఆశ్రయించారు. దీంతో పార్టుటైమ్ స్వీపర్‌లకు అనుకూలంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ ్, ఆర్థికశాఖ అధికారులను మానవ హక్కుల సంఘం ఆధేశించింది. ఆఆధేశాల మేరకు వివరాలు తెప్పించుకున్న అధికారులు ఆతర్వాత మిన్నకుండి పోయారు. షరామామూలే అన్నట్లుగా చేతులు దులుపుకున్నారు. ప్రస్తుతం పార్టుటైమ్ స్వీపర్‌లకు నెలకు రూ.5,200లు వేతనం అందుతోంది. అది కూడా రెండు, మూడు నెలలు తరబడి పెండింగ్‌లో పెట్టడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెరిగిన నిత్యావసర వస్తువులు ధరలు ఆకాశాన్ని అంటుతుంటే చాలీ చాలని వేతనంతో తమ కుటుంబాలు ఆర్ధాకలితో జీవిస్తున్నామని వారు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తమ దయనీయ పరిస్థితిని పరిగణలోకి తీసుకుని పార్టుటైమ్ స్వీపర్‌లుగా ఉన్న తమను ఫుల్‌టైమ్ స్వీపర్‌లుగా గుర్తించి కనీస వేతనం ఇప్పించాలని ప్రభుత్వ పాఠశాలల పార్టుటైమ్ స్వీపర్‌లు వేడుకుంటూన్నారు.

**-పార్టుటైమ్ స్వీపర్‌లను పర్మినెంట్ చేయండి**

**-షేక్.ఇమామ్‌ఖాదర్, జిల్లా అధ్యక్షుడు, తెలంగాణ స్కూల్ స్వీపర్స్ సంఘం**



ఏళ్ళ తరబడి ప్రభుత్వ పాఠశాలలో పార్టుటైమ్ స్వీప ర్‌లుగా పని చేస్తున్న తమ ఉద్యోగాలను వెంటనే పర్మినెంట్ చేయాలని తెలంగాణ స్కూల్ స్వీపర్స్ సంఘం జిల్లా అధ్య క్షుడు షేక్. ఇమామ్‌ఖాదర్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. జీతం చాలక తమ కుటుంబాలు అర్ధాకలితో అలమటిస్తున్నామని ఆయన ఆవేదన చెందారు. మృతి చెందిన స్వీపర్ కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా కానీ పెన్షన్ కానీ లేవని చెప్పారు. మృతి చెందిన స్వీపర్ కుటుంబంలో ఒకరికి జాబు కూడా ఇవ్వడం లేదన్నారు. చనిపోయిన స్వీపర్‌లకు దహన ఖర్చులు కూడా సహాయం చెయ్యడ ం లేదని ఆయన వాపోయారు.

**-పార్టుటైమ్ స్వీపర్‌లకు న్యాయం చేయండి**

**-ఇస్లావత్ బాల్యా, జిల్లా ఉపాధ్యక్షుడు, తెలంగాణ స్కూల్ స్వీపర్స్ సంఘం**



ప్రభుత్వ పాఠశా లలో పార్టుటైమ్ స్వీపర్ లుగా విధులు నిర్వహిస్తున్న తమను ప్రభుత్వం ఫుల్‌టైమ్ స్వీపర్‌లుగా రెగ్యు లరైజ్ చేసి తగిన న్యాయం చేయాలని తెలంగాణ స్కూల్ స్వీపర్స్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఇస్లావత్ బాల్యా తెలిపారు. ఎటువంటి ఉద్యోగ భద్రత లేకుండానే పదవీ విరమణ చేస్తున్నామని, కనీస వేతన చట్టం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.

# వినాయక విగ్రహాల నిమజ్జనానికి మార్గదర్శకాలు

**- రెండు ప్రాంతాల్లో 700 విగ్రహాలు నిమజ్జనం**

**- బందోబస్తుకు 826 మంది నియామకం**

**- పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ సమీక్ష**

**క్రైం ఖమ్మం సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

నగరంలో వినాయక విగ్రహాల నిమజ్జనానికి మార్గదర్శకాలు రూపొందించామని పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ అన్నారు. శనివారం నిమజ్జనం జరిగే మున్నేరు ప్రాంతంలో జరిగే రూట్‌మ్యాప్ అక్కడ తీసుకోవాల్సి న జాగ్రత్తలపై పోలీస్ అధికారులతో సమీక్షించారు. ట్రాఫిక్ ఆంక్షల నేపథ్యంలో సోమవారం జరిగే శోభాయాత్ర రహదారులు ప్రత్యాన్మయ మార్గాలు ఎంచుకోవాలని వివరించారు. జిల్లా పోలీస్, రెవిన్యూ, రోడ్లు, వైద్య, విద్యుత్ శాఖల సమన్వయంతో ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవడం



జరుగుతుందని వెల్లడించారు. పోలీస్ నిఘాను నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని ట్రాఫిక్ ఆంక్షల విషయంలో ఎక్కడా కూడా పొరపాట్లు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత మధ్య విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఖమ్మం డివిజన్‌లోని సుమారు 700ల గణేష్ విగ్రహాలను రెండు ప్రాంతాల్లో నిమజ్జనం చేస్తారని అంచనా ఉందని పేర్కొన్నారు. నిమజ్జనం ముగిసేవరకు ఉత్స వ కమిటీలు చొరవ తీసుకొని ఒక్కోక్క వాహనం వెంట ఇద్దరిని మాత్రమే అనుమతించాలని తెలిపారు. శాంతియుత వాతావరణంలో జరిగే శోభా యాత్రలో సౌండ్ సిస్టం, డిజేలు లేజర్ కిరణాలు వినియోగించడం నిషిద్ధమని ప్రకటించారు. వాహనాల డ్రైవర్లు మద్యం, మత్తుపానీయాలు సేవించవద్దని గత ఏడాది ఏ విధంగా ప్రజలు సహకరించారో అదేస్ఫూర్తితో ఈసారి కూడా పోలీసులకు సహకారాన్ని అందించాలన్నారు. అదనపు కమీషనర్లు నరేష్‌కుమార్, ప్రసాద్‌రావు, విజయ్‌బాబుతో సహ సుమారు 826 మంది పోలీస్ బందోబస్తుకు నియమించామన్నారు. ఈ సందర్భంగా ఏసిపి లు 7 గురు, సిఐలు 18 మంది, ఎస్సైలు 62 మంది, ఎయస్సై, హెడ్‌కానిస్టేబుళ్ల 175, కానిస్టేబుళ్ల 405, హోంగార్డులు 159 చొప్పున వినియోగిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఇదిలావుండగా జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో జరిగే నిమజ్జనాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని కమీషనర్ సునీల్‌దత్ తెలిపారు.

# సి ఫోర్ ఎక్సలెన్స్ అవార్డులో న్యూవిజన్‌కు మొదటి ర్యాంక్

**ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:**

ఉన్నత విద్యా ప్రమాణాలతో బోధన గావించే పాఠశాలలకు సిఫోర్ స్కూల్ ర్యాంకింగ్స్ వారు జాతీయ స్థాయిలో అందించే ప్రతిష్టాత్మక సి ఫోర్-24 అవార్డును ఖమ్మంనగరంలోని న్యూవి జన్ పాఠశాల మొదటి ర్యాంక్‌ను కైవసం చేసుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎండి అబాద్ అలీ తెలిపారు. పాఠశాల విద్యలో ఉన్నత ప్రమాణాలును పాటిస్తూ, అత్యుత్తమ బోధన గావించే పాఠశాలలకు సిఫోర్ స్కూల్ వారు జాతీయ స్థాయిలో సర్వేని ప్రతి సంవ త్సరం నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా 2024లో నిర్వహించిన సర్వేలో తెలంగాణ రాష్ట్రస్థాయిలో సి ఫోర్ ర్యాంకింగ్‌లో 30వ ర్యాంక్, ఖమ్మం జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంక్ పొందడం జరిగిందని ప్రిన్సిపల్ తెలిపారు.ఈ నెల సెప్టెంబర్ 11న న్యూఢిల్లీలో జరిగిన అవార్డు



ఫంక్షన్‌లో న్యూవిజన్ విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సిహెచ్ కార్తీక్, ఈ అచీవ్మెంట్ అవార్డు పొందడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా న్యూవిజన్ విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్ జికె ప్రసాద్ మాట్లాడుతూ దేశంలోని ప్రముఖ ఐఐటి, ఎన్ఐటి, మెడికల్ కళాశాలలో న్యూవిజన్ విద్యార్థులు విద్యను అర్జిస్తున్నారు. ఉపాధ్యాయుల కృషి వల్లనే ఇంత ఘనత సాధించామని తెలిపారు. ఉత్తమ విద్యా బోధన అందిస్తూ న్యూవిజన్ పాఠశాల విద్యారంగంలో ముందుకు సాగుతుందని దానిలో భాగంగానే ఈ అత్యుత్తమ అవార్డును పొందడం జరిగిందని అందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూవిజన్ విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్ జి.కే.ప్రసాద్, అకాడమిక్ డైరెక్టర్, సిహెచ్.కార్తీక్, డైరెక్టర్ గోపిచంద్, ప్రిన్సిపల్ ఎండి అబాద్ అలీ, జెవి మైకేల్, సిహెచ్ మాధవి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సమాజానికి ఎన్నారై ఫౌండేషన్ సేవలు స్ఫూర్తిదాయకం

**ఖమ్మం,విద్యావిభాగం, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త:**

సమాజానికి ఎన్నారై ఫౌండేషన్ సంస్థ అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని ఎన్ఆర్ఐ ఫౌండేషన్ 10వ వార్షికోత్సవ సభలో వక్తలు పేర్కొన్నారు. స్థానిక స్వర్ణభారతి కళ్యాణ మండపంలో శనివారం వేడుకగా జరిగిన ఎన్నారై ఫౌండేషన్ వార్షికోత్సవ సభలో వక్తలు పలు అంశాలపై వారి సేవలను అభినందిస్తూ మాట్లాడారు. ఎన్ఆర్ఐ ఫౌండేషన్ యూఎస్ కోర్ కమిటి సభ్యులు బాబు బయ్యన అధ్యక్షతన జరిగిన ఈ వార్షికోత్సవ వేడుకలో తుమ్మల యుగందర్‌తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ శంకర్‌నాయక్, డిప్యూటీ పోలీస్ కమీషనర్ నరేష్‌కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ, ప్రధాన అతిధులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా యువనేత తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేయడానికి ఎన్ఆర్ఐ ఫౌండేషన్‌తో కలిసి పనిచేస్తాననిఅన్నారు. జాయింట్ కలెక్టర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ పేదరికంతో బాధపడుతూ చదువులకు దూరమవుతున్న విద్యార్థుల తలరాతలు మార్చేందుకు ఎన్నారై ఫౌండేషన్ అందిస్తున్న విద్యా సేవలు మార్గదర్శకం అన్నారు.అట్టడుగు వర్గాల ప్రజల బ్రతుకుల్లో వెలుగులు నింపేందుకు మేము సైతం అంటూ వారు అందిస్తున్న విశిష్ట సేవలు చైతన్య పరుస్తున్నాయన్నారు. డిప్యూటీ పోలీస్



కమీషనర్ నరేష్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల మహిళల సాధికారత కోసం, దివ్యాంగుల అభ్యున్నతి కోసం పౌండేషన్ సేవలు ప్రతి ఒక్కరిలో మార్పులు తీసుకొని వస్తున్నాయని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడానికి పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూమ్స్, బెంచీలు, స్కాలర్‌షిప్‌లు, కంప్యూటర్ ల్యాబ్‌లు, డిక్షనరీల బహుకరణ, సైన్స్ కిట్స్ అందిస్తూ విద్యార్థుల్లో జీవితాల్లో వెలుగులు నింపుతూ జ్ఞానాన్ని పెంచుతున్నాయని వివరించారు. సభలో ఎన్నారై ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు బోనాల రామకృష్ణ, యూఎస్‌కోర్ కమిటి సభ్యులు హరినాథ్ దొడ్డపునేని మాట్లాడుతూ ప్రభుత్వపాఠశాలలో డిజిటల్ క్లాస్ రూమ్స్, బెంచీలు,స్కాలర్‌షిపులు, కంప్యూటర్ ల్యాబ్‌లు, డిక్షనరీల బహుకరణ, సైన్స్ కిట్స్ అందిస్తూ విద్యార్థుల్లో జీవితాల్లో వెలుగులు నింపుతూ,జ్ఞానాన్ని పెంచుతున్నాయని వివరించారు. సభలో ఎన్నారై ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు బోనాల రామకృష్ణ, యూఎస్



కోర్ కమిటి సభ్యులు హరినాథ్ దొడ్డపునేని మాట్లాడుతూ 130 మంది హైస్కూల్ విద్యార్థినీలకు 8లక్షల విలువైన సైకిళ్లు, ముగ్గురు ఇంజనీరింగ్ విద్యార్థినిలకు ల్యాప్‌ట్యాప్ మహిళలకు ఐదు కుట్టుమిషన్లు, ప్రభుత్వ విద్యాలయాల్లో చదివే పేద విద్యార్థులకు 4లక్షల స్కాలర్‌షిప్‌లు, పది వరద బాధిత ప్రభుత్వ పాఠశాలలకు 1300 మంది పిల్లలకు స్కూల్ బ్యాగ్ కిట్స్ మరో 50 మంది 3లక్షల రూపాయలతో దివ్యాంగులకు కృత్రిమ పాదాలను ఐదు ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. సమాజానికి వివిధ సేవలను అందిస్తున్న జిల్లాలోని 46 స్వచ్ఛంద సంస్థల వారిని ఆహ్వానించి ఘనంగా సత్కరించి వారి సేవలను అభినందించారు. ప్రత్యేకంగా విచ్చేసిన ఎన్నారైలు హరనాథ్ దొడ్డపనేని, లాక్స్ చెపూరి, సందీప్‌బండి, సాగర్ కట్టా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ ఫౌండేషన్ బాధ్యులు పసుమర్తి రంగారావు, దండ్యాల లక్ష్మణ్‌రావు, తుక్కాని శ్రీనివాసరెడ్డి, బత్తుల రాజేశ్వరి, పద్మశ్రీ వనజీవి రామయ్య, అన్నం శ్రీనివాస్, శ్రీరామ్ హిల్స్, వెల్ఫేర్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరు, ఖమ్మం రూరల్



## త్రివేణిలో ఘనంగా హిందీ దినోత్సవం

**ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:**

జాతీయ హిందీ దినోత్సవం సందర్భంగా త్రివేణి పాఠశాలలో ఘనంగా వేడుకలు జరిగాయి.జాతీయ భాషగా హిందీ ప్రకటింపబడిన కారణంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14వ తేదిన జాతీయ హిందీ బాషా దినోత్సవంగా జరుపుకుంటారు. ఉత్తర దక్షిణ బారతదేశాల మద్య భాషా సాంస్కృతిక వారధిగా హిందీ భాషను మన ప్రభుత్వం గుర్తించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి పాల్గొని గాందీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించి భారతదేశ సాంస్కృతిక, సామాజిక వారధిగా ఉత్తర దక్షిణ భారతదేశంలో ప్రజలు మేమంతా ఒకటే అనే భావనను పెంపొందించుకుంటూ త్రిభాషా సూత్రాన్ని అనుసరించి విద్యను అభ్యసిస్తూ ఉన్నారని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ హిందీ భాష నేర్చుకోవడం వల్ల భారతదేశంలో ఏ ప్రాంతంలోనైనా మనం మనగలమని అన్నారు. హిందీ భాష భారతీయులందరి భాష అని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రివేణి, కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, శ్రీదేవి క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ పాల్గొన్నారు.

## ముంపు బాధిత విద్యార్థులకు యస్‌బిఐటి ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ

**ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:**



గత వారం ఖమ్మంను ముంచెత్తిన వరదలతో సర్వం కోల్పోయిన విద్యార్థులకు తమవంతుగా పుస్తకాలను పంపిణీ చేసినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ప్రకృతి వైపరిత్యాలు విద్యకు ఆటంకం కాకూడదనే సదుద్దేశంతో తమ కళాశాల విద్యార్థుల సహకారంతో స్థానిక సారధినగర్‌లోని ప్రభుత్వ జూబ్లిపుర పాఠశాలతో పాటు వెంకటేశ్వరనగర్‌లోని పాఠశాలలో సుమారు 200 మంది విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేశామని కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డా.జి.ధాత్రి, కార్పొరేటర్ తోట రామారావు, ఎంఈఓ రాములు, కళాశాల ప్రిన్సిపల్ డా.జి.రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ అమిత్ బిందాజ్, అకడమిక్ డైరెక్టర్స్ గంధం శ్రీనివాసరావు, శివప్రసాద్, ప్రవీణ్‌కుమార్, రవీంద్రబాబు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## నిబద్ధత కలిగిన నాయకుడు బసవనారాయణ : పొంగులేటి

**రఘునాథపాలెం సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :**

దివంగత రాజకీయ కురువృద్ధుడు కుతుంబాకా బసవనారాయణ నిబద్ధత కలిగిన నాయకుడని రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచారా శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం గ్రామంలో శనివారం జరిగిన సంస్మరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ గ్రామంలో తొలి సొసైటీ అధ్యక్షుడుగా పనిచేసిన హయాంలో ఆనాటి నుంచి నేటివరకు ఆయాన చేసిన సేవలను గ్రామ అభివృద్ధికి పాటుపడ్డారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భార్య సరస్వతి, కుమారులు కెవికె శ్రీనివాస్, కెవికె శ్రీదర్, కెవికె శ్రీరామ్, కోడళ్లు విష్ణువందన, సునీత, స్వప్న కుటుంబసభ్యులను మంత్రి పరామర్శించారు. కార్యక్రమంలో డిసిసిబీ డైరెక్టర్ తుళ్ళూరు బ్రహ్మయ్య, నాయకులు మిక్కిలినేని నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## రెజొనెన్స్ఇన్ఫో స్కూల్‌లో జాతీయ హిందీ దివాస్ వేడుకలు

**ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:**

సెప్టెంబర్ 14న జాతీయ హిందీ దివాస్ రోజున ఆనందోత్సవాలతో జరుపుకున్నారని రెజొనెన్స్ ఇన్ఫోస్కూల్ డైరెక్టర్ ఆర్.వి.నాగేంద్రకుమార్ ఒక ప్రకటనలో తెలియజేసి ఈ సందర్భంగా జాతి పిత మహాత్మగాంధీ గారి చిత్రపటానికి పూలమాలతో సత్కరిస్తూ హిందీ భాషను రాజ్యాంగం జాతీయ భాషగా గుర్తించి దేశ వ్యాప్తంగా హిందీ ప్రాముఖ్యతను వివరించారు.ప్రతి విద్యార్థి హిందీ, ఇంగ్లీష్ భాష పైన మంచి పట్టు సాధిస్తూ చదువుకోవాలని వివరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ నీలిమ మాట్లాడుతూ తమ విద్యార్థులకు విజ్ఞానంతో పాటు భాషా పాండిత్యంపై సరైన పట్టు సాధించే విధంగా భాషోపాధ్యాయులతో చక్కటి ప్రోత్సాహన్ని ఇస్తున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు హిందీ భాషలో ఉపన్యాస, క్విజ్ పాటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రిన్సిపాల్ టి.గోపాలకృష్ణ, హిందీ దివాస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## సీతారాం ఏచూరి అంతిమ యాత్ర సందర్భంగా ర్యాలీ

**ఖమ్మం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:**

ఖానాపురంహావేలి సిపిఐ(ఎం) పార్టీ తరుపున కా.సీతారాం ఏచూరి అంతిమయాత్ర ర్యాలీ ఇందిరానగర్ సెంటర్ నుండి ఇల్లందు క్రాస్ రోడ్డు సెంటరు మీదుగా గట్టాయిసెంటర్ నుండి సిపిఐ(ఎం) పార్టీ జిల్లా కార్యాలయం వరకు ర్యాలీ తీయటం జరిగింది.ఈ ర్యాలీలో సిపిఐ(ఎం) పార్టీ రాష్ట్ర కమిటి సభ్యుడు యర్రా శ్రీకాంత్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు బుగ్గవీటి సరళ పాల్గొని మాట్లాడుతూ ఏచూరి గారి మరణం సిపిఐ(ఎం)పార్టీకే గార యావత్ భారతదేశ ప్రజలకు నష్టమన్నారు.రాజ్యసభ సభ్యుడుగా మంచి పార్లమెంటరీయరుగా శ్రామిక వర్గానికి ఆశేష సేవలందించారు. ప్రజా వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా అధికార ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టి రాజ్యాంగ బద్దంగా నిలుపుదల చేసి కార్మిక, కర్షక, పేద ప్రజానీకానికి



ఎంతగానో మేలు చేశారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో దేశం ముక్కలుగా ఉండి రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటమే సీతారాం ఏచూరికి ఇచ్చే ఆసలైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో హావేలి కార్యదర్శి దొంగల తిరుపతిరావు, జిల్లా కమిటి సభ్యులు ఎర్రా శ్రీనివాసరావు, బషీరుద్దీన్,నాయకులు ఎస్‌కె.మీరా, సిహెచ్.వెంకటేష్, నాగేశ్వరరావు, అమరావతి, శ్రీను,ఆనందరావు, వెంకన్న, నాగరాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## న్యూవిజన్‌లో హిందీ దివాస్

**ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:**

భారత అధికార,జాతీయ భాషగా హిందీని గుర్తిస్తూ రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో పొందుపరచిన సందర్భంగా నిర్వహించుకునే హిందీ బాషా దినోత్సవాన్ని న్యూవిజన్ పాఠశాలలో ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అబాద్ అలీ తెలిపారు. భారత జాతీయోద్యమంలో అఖిల భారతాన్ని జాగృతం చేసి, ఏకతాటిపై నడిపేందుకు ఆనాడు హిందీ భాష ఎంతగానో దోహదపడినందున హిందీని జాతీయ, అధికార భాషగా గుర్తించబడిందని ప్రిన్సిపల్ అబాద్ అలీ ఈ సందర్భంగా




తెలిపారు. ప్రపంచంలో అత్యధికులు మాట్లాడే రెండవ భాష హిందీ అని, ఈ భాషను లాంగ్వేజ్ ఆఫ్ యూనిటీగా పిలుస్తారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆలపించిన హిందీ గీతాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ప్రదర్శించిన చార్టులు, హిందీ భాష ఆవశ్యకతను తెలిపేనాటిక అబ్బురపరిచాయి. హిందీ అధ్యాపకులు హిందీ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో న్యూవిజన్ విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ సిహెచ్ కార్తీక్, ప్రిన్సిపల్ యండి అబాద్ అలీ, హిందీ అధ్యాపకులు రూప, గౌసియా, ఇబ్రహీం,సయ్యద్ జానీపాషా, షమీమ్ పాల్గొన్నారు.




# సింగరేణి ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**- మణుగూరు ఏరియాలో పర్యటించిన జీఎం(సెక్యూరిటీ) కె.శ్రీనివాసరావు**

*మణుగూరు, (ప్రభాతవార్త), సెప్టెంబర్ 14 :*

సింగరేణి సంస్థ ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జీఎం(సెక్యూరిటీ) కె.శ్రీనివాసరావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన పీకేఓసీ-2 మైన్‌ను సందర్శించి పరిశీలించారు. అనంతరం ఏరియా సెక్యూరిటీ విభాగం అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సింగరేణి ఆస్తులకు రక్షణ కల్పించాలని, ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. జీఎం(సెక్యూరిటీ) కె.శ్రీనివాసరావు మణుగూరు ఏరియాకు తొలసారిగా విచ్చేసిన సందర్భంగా



ఏరియా సెక్యూరిటీ అధికారులు, సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీకేఓసీ పీవో లక్ష్మీపతిగౌడ్, ఏరియా ఇంజినీరు శ్రీనివాస్, మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, డీజీఎంలు ఎస్.రమేష్, కె.వెంకట్రావు, శ్రీనివాసమూర్తి, అనురాధ, ప్రాజెక్టు మేనేజర్ రాంబాబు, పర్యావరణ అధికారి శ్రీనివాసరావు, ఎస్వోటూ జీఎం(సెక్యూరిటీ) వేణుమాధవ్, సెక్యూరిటీ ఆఫీసర్ కట్ల శ్రీనివాస్, ఎస్టేట్ అధికారి బాబుల్‌రాజ్, రాజనర్సు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిజయ విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు

*మణుగూరు, (ప్రభాతవార్త), సెప్టెంబర్ 14 :*



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం మణుగూరులో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా మణుగూరు భగత్‌సింగ్‌నగర్‌లో శ్రీవిజయవిఘ్నేశ్వరస్వామి నవరాత్రి వేడుకలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు ఎమ్మెల్యే పాయంను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, పట్టణ అధ్యక్షులు శివసైదులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జమాతే ఇస్లామీ హింద్ ఆర్థికసహాయం

*మణుగూరు, (ప్రభాతవార్త), సెప్టెంబర్ 14 :*



మణుగూరులో ఇటీవల ఆర్టీసీబస్సు ఢీకొని ప్రమాదానికి గురైన షేక్ అహ్మద్ అనే వ్యక్తి ఆపరేషన్ వైద్యఖర్చుల నిమిత్తం మణుగూరు జమాతే ఇస్లామీ హింద్ శాఖ వారి ఆధ్వర్యంలో శనివారం రూ.35వేలు ఆర్థికసహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరుశాఖ అధ్యక్షులు జనాబ్ అబ్దుల్ రహీం, సయ్యద్ మౌలాలి, నిజాముద్దీన్, నసీం అహ్మద్, మల్సూర్, సయ్యద్ ఉమర్, చాంద్‌పాష, కుతుబుద్దీన్, మహ్మద్‌రఫీ, ఇమాన్‌ముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశం గర్వించదగ్గ నాయకుడు సీతారాం ఏచూరి

**-రామకృష్ణపురం గ్రామంలో ఏచూరి చిత్రపటానికి ఘననివాళులు**

*దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :*



మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి సీపీయం పార్టీ ఆధ్వర్యంలో ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ సీనియర్ నాయకుడు యలమంచి రవికుమార్, సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన మాట్లాడుతూ .. భారతదేశం గర్వించదగ్గ గొప్ప నాయకుడు సీతారాం ఏచూరి అని, సీపీయం పార్టీకి భారతదేశ సెక్రటరిగా పనిచేస్తూ దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై తనదైన శైలిలో పోరాటాలకు రూపకల్పన చేసి పేదలకు, మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడేలా పార్లమెంట్‌లో చట్టాలు తెచ్చేందుకు తన వంతు కృషి చేశారని ఆయన మరణం సీపీయం పార్టీకు తీరని లోటని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పి.నరేందర్‌రెడ్డి, కారం పుల్లయ్య, బొల్లి సూర్యచంద్రరావు, మల్లారెడ్డి, సీతారామరెడ్డి, అంబటి శ్రీనివాసరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నిరాశ్రయులను ఆదుకోవడంలో ఆర్యవైశ్యులు ముందుంటారు

**- మణుగూరులో రూ.6లక్షల విలువగల నిత్యావసరాల కిట్లు పంపిణీ**

**- ఆర్యవైశ్యసంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు**

*మణుగూరు, (ప్రభాతవార్త), సెప్టెంబర్ 14 :*



నిరుపేదలను, నిరాశ్రయులను ఆదుకోవడంలో ఆర్యవైశ్యులు ముందు ఉంటారని ఆర్యవైశ్యసంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు అన్నారు. శనివారం మణుగూరు కిన్నెరా కళ్యాణమండపంలో హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ, ఇండియన్ ఇనిస్టూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో వరదబాధితులకు రూ.6లక్షల విలువైన 300 నిత్యావసరాల కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మణుగూరు మండలం, పట్టణంలో పలు ప్రాంతాలు వరదముంపుకు గురై ఎన్నో కుటుంబాలు రోడ్డునపడ్డాయని, వారి కష్టం నీళ్లపాలైందని అన్నారు. కష్టాల్లో ఉన్నవారిని అక్కున చేర్చుకోవాలనే ఉద్దేశ్యంతో మణుగూరు ఆర్యవైశ్య సంఘం విజ్ఞప్తి మేరకు 300కుటుంబాలకు రూ.6లక్షల విలువగల 20రకాల నిత్యావసరాలతో కూడిన కిట్లను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య రాష్ట్ర మహాసభ వైస్‌ప్రెసిడెంట్ దోసపాటి వెంకటేశ్వరరావు, కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య సంఘం మహాసభ అధ్యక్షులు రాధారమేష్, హైదరాబాద్ ఐఐఎంసీ కళాశాల చైర్మన్ కె.రఘువీర్, ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ప్రోగ్రాం ఆఫీసర్ ఈ.రామకృష్ణ, ఎన్‌సీసీ ఆఫీసర్ వసంత్, హైదరాబాద్ పట్టణ ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు సరాబు లక్ష్మణగుప్తా, మహిళా అధ్యక్షురాలు చిత్తలూరి ఉమ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుగూరి నరేష్, జిల్లా కోశాధికారి చీమకుర్తి తాతాశ్రీనివాసరావు, జిల్లా గౌరవ అధ్యక్షులు పెండ్యాల విజయభాస్కర్, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు దారా నగేష్, పల్లెర్ల చంద్రశేఖర్, కత్తి రాము, దండా నర్సింహారావు, విజయానంద్, విజయ్, కిషన్, రాజేశ్వర్, శ్యాంసుందర్, నిరంజన్, దింటకుర్తి బ్రహ్మయ్య, చిట్టూరి శేషుబాబు, సముద్రాల కృష్ణమూర్తి, సుగ్గల భాను, దోసపాటి ధర్మయ్య, కేసా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం జరిగే గిరిజన దర్బార్ రద్దు

*భద్రాచలం, (ప్రభాతవార్త) :*

సోమవారం మిలాద్ ఉన్ నబీ (పండుగ) సందర్భంగా భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో జరిగే గిరిజన దర్బార్ రద్దు చేసినట్లు భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. మిలాద్ ఉన్ నబి (పండుగ) ఉన్నందున ఐటిడిఏ యూనిట్ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండని కారణంగా గిరిజన దర్బార్ రద్దు చేయడం జరిగిందని, గిరిజనులు ఇట్టి విషయాన్ని గమనించి అర్జీలు సమర్పించడానికి భద్రాచలంలోని ఐటిడిఏ కార్యాలయంకు రావొద్దని ఆయన తెలిపారు.

## గణేష్ మండపాల్లో మహా అన్నదానం

**ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాయం హాజరు**

*పినపాక, సెప్టెంబర్ 14, (ప్రభాతవార్త)*



మండల పరిధిలోని పలు గ్రామాల్లో గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏడూళ్ల బయ్యారం పంచాయతీ సెంటర్‌లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నవరాత్రుల వేడుకల్లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. తొలుత ఉత్సవ కమిటీ పాయంకు ఘనంగా స్వాగతం పలికింది. అనంతరం ఎమ్మెల్యే మహాగణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా పాడి పంటలు, సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని మహా గణపతిని ప్రార్థించినట్లు తెలిపారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. అనంతరం గంగ్రాతి సమ్మయ్య, వెంకటమరణ దంపతులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఏడూళ్ల బయ్యారం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరైన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నదాన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ వైస్ ఎంపిపి కంది సుబ్బారెడ్డి, గంగిరెడ్డి, వెంకటరెడ్డి, ఉడుముల లక్ష్మిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు గంగ్రాతి ప్రవీణ్ కుమార్, ఉడుముల రవీందర్ రెడ్డి, గీద వెంకటేశ్వర్లు తోట వెంకటేశ్వర్లు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిమ్మలగూడెం గ్రామంలో ఉచిత వైద్యశిబిరం

*దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :*

నర్సాపురం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.సుభాష్ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలం మారుమూల గ్రామమైన నిమ్మలగూడెం గ్రామంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ఇంటింటికి ఫీవర్ సర్వే నిర్వహించి జ్వర పీడితులను గుర్తించారు. ఈ సందర్భంగా గ్రామంలో వైద్యశిబిరం నిర్వహించి బీ.పీ, షుగర్ పరీక్షలను నిర్వహించారు. గర్భిణీ బాలింతలకు తగు సూచనలు, ఆరోగ్య సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం పీహెచ్‌సీ వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విఘ్నేశ్వరుడి అన్నప్రసాదం మహద్భాగ్యం

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**

గణేష్ నవరాత్రుల్లో బాగంగా విఘ్నేశ్వరుడి మండపాల వద్ద భక్తులకు అందజేస్తున్న విఘ్నేశ్వరుడి అన్నప్రసాదం భక్తులకు అందజేయడం భక్తులకు మహద్భాగ్యం అని ఇల్లెందు సిఐ బత్తుల సత్యనారాయణ అన్నారు. ఎల్‌బిఎస్ నగర్, కళాసిబస్తీతో పాటు ఇల్లెందు పట్టణంలో నవరాత్రల సందర్భంగా మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమాల్లో సిఐ, వార్డు కౌన్సిలర్ పత్తి స్వప్న పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమాలను నిర్వాహకులు ఎంతో గొప్పగా ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. నవరాత్రుల సందర్భంగా వార్డులలో ఏర్పాటు చేసిన మండపాల నిర్వాహకులు ఈ నెల 17వ తేదీన నిమజ్జనం సందర్భంగా వీలైనంత త్వరగా నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేయాలని అన్నారు. నిమజ్జనం సందర్భంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసు వారికి సహకరించాలని సూచించారు. వినాయక ఊరేగింపు సమయంలో ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగే విధంగా అల్లర్లు సృష్టిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని అన్నారు. నిర్వాహకులు పూర్తి భాద్యతాయూతంగా వ్యవహరించి గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించుకుందామని అన్నారు. అన్నదాన కార్యక్రమంలో నిర్వాహకులు ఎటూజడ్ శ్రీనివాస్, అయిత సత్యం, అంజి సింగ్, మంగల్‌సింగ్, కాపు సునీల్, సైదులు, అయిత సాయి కుమార్, కిషన్, శ్రీను, ముఫీద్ తదితరులు పాల్గొన్నారు.





# పౌరహక్కుల సంఘం నేతలను వెంటనే విడుదల చేయాలి

**ఇల్లెందు, ప్రభాతవార్త:**

మణుగూరు కేంద్రంలో నిర్బందించిన పౌరహక్కుల సంఘం నేతలను వెంటనే విడుదల చేయాలని సిపిఐఎల్ఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య డిమాండ్ చేశారు. దేశంలో రాష్ట్రంలో రోజురోజుకు మానవ హక్కులు హరించబడుతున్నాయన్నారు. జిల్లాలోని రఘునాథపల్లి, కరకగూడెం మధ్య జరిగిన ఎన్కౌంటర్‌పై నిజనిర్ధారణకు వెళ/తున్న సిఎల్సీ బృందాలను పోలీసులు నిర్బందించడం అప్రజాస్వామిక చర్య అన్ని పేర్కొన్నారు. రాష్ట్ర పరిధిలో జరిగే బూటకపు ఎన్కౌంటర్‌రుల వెనుక రాష్ట్ర ప్రభుత్వం పాత్ర కూడా ఉందనడంలో ఎటువంటి సందేహం లేదని పేర్కొన్నారు. వికసిత్ భారత్ అంటూనే పచ్చని అడవుల్లో రక్తపు ఏరులను పారిస్తున్నారని ఆరోపించారు. అమూల్యమైన ఖనిజాలను,



సహజసంపదలను బడా, పెత్తందారుల కంపెనీలకు కట్టబెట్టేందుకే కగార్ పేరుతో మారన హోమం జరిపిస్తున్నారని పేర్కొన్నారు. సాయుధ బలగాలను, సిఐఎస్ఎఫ్, సీఆర్‌పీఫ్‌లతో అడవుల్లో కూంబింగ్ నిర్వహిస్తూ ఆదివాసీలను అణచివేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర పరిధిలో జరుగుతున్న ఎన్‌కౌంటర్‌లపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని అడవుల్లో సాయుధ బలగాలను, పోలీసు బెటాలియన్‌లను వెంటనే వెనక్కి పంపించాలని అన్నారు. ప్రజాసంఘాలపై అప్రకటిత నిషేధాలను వెంటనే నిలిపివేయాలని కోరారు.

# సంక్షేమ పథకాలను ప్రవేటు సంస్థలకు అప్పగించొద్దు

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను ప్రవేటు ఇన్సు రెన్సు కంపెనీలకు ఇవ్వొదని జేఏసీ నాయకులు ఆధ్వర్యంలో కార్మికుల అడ్డావద్ద సంతకాల సేకరణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద మరణం, సహజ మరణం, శాశ్వత అంగవైకల్యం, సంక్షేమ పథకాలను అన్యురెన్స కంపెనీలకు టెండర్ల ద్వారా అగప్పగించి ప్రభుత్వం తన బాధ్యతల నుంచి తప్పుకోవాలనే ఆలోచనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వేల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని నియమించి నిధులను దారి మళ్లించకుండా కార్మికుల సంక్షేమం కోసమే ఖ్చుచేయాలని సంక్షేమ పథకాలను ప్రభుత్వమే అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు రావూరి ఉపేందర్, కొక్కు సారంగపాణి, షేక్ యాకూబ్ షావళి, వీరోజు శేషయ్య, బొర్ర రమేశ్; కార్మికులు పాల్గొన్నారు.



# క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శిస్తూ గెలుపుకై శ్రమించాలి

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**

క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ క్రీడల్లో పాల్గొనాలని సింగరేణి ఇల్లెందు ఏరియా క్రీడల గౌరవ కార్యదర్శి సాయి స్వరూప్ అన్నారు. స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియోషన్ ఆధ్వర్యంలో శనివారం డిపార్ట్‌మెంట్ లాన్ టెన్నీస్ క్రీడను ఆయన ప్రారంభించారు. రీజినల్, కంపెనీ స్థాయి, కోల్ ఇండియాలో రాణించాలని అన్నారు. ఉపరితలగని టీంలలో మెన్స్, డబుల్‌స, వెటరన్స్ కేటగిరిలలో మ్యాచ్‌లను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ కోఆర్డినేటర్ రమేశ్‌షింగ్, జనరల్ కెప్టెన్ అన్వర్, క్రీడాకారులు పాల్గొన్నారు.



# పిపిసి అధ్యక్షుడికి ఎమ్మెల్యే కోరం శుభాకాంక్షలు

**ఇల్లెందు, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ నియమితులైన సందర్భంగా ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలను తెలియజేశారు. హైదరాబాద్‌లో శనివారం ఈ మేరకు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్‌గౌడ్‌ను ఏఐసిసి ప్రకటించడం హర్షణీయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీ కోసం శ్రమించే వారికి సముచిత న్యాయం కల్పిస్తుందని అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తుందని పిసిసి అధ్యక్షుడిగా మహేష్



కుమార్ గౌడ్ నియామకంతో స్పష్టమైందని అన్నారు. రాన్నున పంచాయతీ ఎన్నికల్లో మహేష్‌కుమార్ గౌడ్, సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలో కాంగ్రెస్‌జెండా ఎగరడం ఖాయమన్నారు. టిపిసిసి అధ్యక్షుడిగా మహేష్‌కుమార్‌గౌడ్ నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు.




# ఆశ్రమ పాఠశాలలో పర్యవేక్షణలోపం

## విద్యార్థుల భద్రత,ఆరోగ్యంపై తల్లిదండ్రుల ఆందోళన

**టేకులపల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 14:**

టేకులపల్లి మండలంలోని ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల భద్రత,ఆరోగ్యంపై తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల పర్యవేక్షణ లోపంతో తాజాగా ఇద్దరు విద్యార్థులు పాఠశాల నుంచి పారిపోయిన సంఘటన శుక్రవారం జరిగింది. ఈ మేరకు లక్ష్మీదేవిపల్లి మండలం ఉయ్యాలబడవ గ్రామానికి చెందిన ఈసం అభిరామ్, శెట్టిపల్లి గౌతమ్ విద్యార్థులు కోయగూడెం ఆశ్రమ పాఠశాలలో ఆరోవతరగతి చదువుతున్నారు. ఈ క్రమంలో శుక్రవారం సాయంకాల సమయంలో పాఠశాల నుంచి బయటికి వెళ్ళినట్లు పాఠశాల సిబ్బంది తెలిపారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది రాత్రి వరకు అన్ని వెతికిన ఆచూకి లభించలేదు. కాగా శనివారం తెల్లవారుజామున విద్యార్థులు తమ ఊరి సమీపంలోని పాఠశాలలో దోరకడంతో తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది ఉపిరి పిల్చుకున్నారు. ఏటీడబ్ల్యూవో రాధ శనివారం కోయగూడెం ఆశ్రమ పాఠశాలలో



తనిఖీ చేసి, విద్యార్థులతో మాట్లాడి సమాచారం తెలుసుకున్నారు. కాగా పర్మినెంట్ వాచ్‌మెన్ లేకపోవడం కుకింగ్ సిబ్బందిలో ఉన్న మహిళలు ఇద్దరిని ఒకరిని పగలు వాచ్‌మెన్‌గా రాత్రి వేళలో డైలీ వర్కర్‌ని వాచ్‌మెన్‌గా పెట్టడంతో ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలో దోమతేరలు ఇవ్వకపోవడం హైల్త్ క్యాంప్‌లు నిర్వహించపోవడంతో ఓ పక్క భద్రత మరోపక్క ఆనారోగ్య బారిన పడుతున్నట్లు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు జ్వరం బారిన పడితే వారే వెళ్ళి సులానగర్ పీహెచ్‌లో చూపించుకునే పరిస్థితి ఏర్పడిందని తల్లి దండ్రులు వాపోతున్నారు. గతంలోనే ఇలాంటి సంఘటనలు జరిగిన అధికారులు హడావుడిగా పాఠశాలలను సందర్శించడం కంటి తుడుపు చర్యలు తీసుకోవడం రివాజుగా మారింది. పూర్తి స్థాయిలో ఉన్నతాధికారులు ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యాలు, ఇబ్బందులు తెలుసుకోవాలని, నిర్లక్ష్యంగా ఉన్న పాఠశాల సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# విగ్నేశ్వరుడి దయ అందరిపై ఉండాలి

## - వినాయక మండపాల్లో మంత్రి పొంగులేటి పూజలు

**కొత్తగూడెం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :**

ఆ విఘ్నేశ్వరుడి దయతో జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం రాత్రి జిల్లాలోని కొత్తగూడెం పాల్వంచ పట్టణాల్లో ఏర్పాటు చేసిన వివిధ గణేష్ మంటపాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మంత్రి పొంగులేటికి సాదరంగా ఆహ్వానం పలికారు. అనంతరం అర్చకులు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఎన్ని సమస్యలు వచ్చినా సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ప్రభుత్వం ముందుంటుందని అన్నారు. కార్యక్రమాల్లో మాజీ జడ్పీ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు, కొత్వాల శ్రీనివాసరావు, ఆళ్ళ మురళి, ఊకంటి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.



## సిఐటియు ఆధ్వర్యంలో ఏచూరి సంతాప సభ

*దమ్మపేట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:*
మండలంలోని మందలపల్లి సుందరయ్య భవన్‌లో సిఐటియు ఆధ్వర్యంలో సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభను నిర్వహించారు. ఈశ్వరమ్మ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో సిఐటియు



జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జునరావు మాట్లాడుతూ ఏచూరి కార్మిక, కర్షక సమస్యలపై అనేక పోరాటాలు చేసిన గొప్ప వ్యక్తి అని, ప్రజా ఉద్యమాలకు ఊపిరి పోసిన గొప్ప నేత అని కొనియాడారు. యుపిఎ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కామన్ మినిమం ప్రోగ్రాం ఆధారంగా అటవీహక్కుల చట్టం, మహాత్మగాంధీ, జాతీయ ఉపాధిహామీ పథకం, పేదల కోసం ఆ చట్టాలు తీసుకురావడంలో కీలక పాత్ర వహించారని అన్నారు. దేశంలో మరోసారి మతతత్వ శక్తులు విజృంభించకుండా ఉండేందుకు ప్రతిపక్ష పార్టీలను ఐక్యం చేసి ఇండియా కూటమి ఏర్పాటు చేయడంలో ఏచూరి పాత్ర అద్వితీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొప్పుల శ్రీను, సరోజిని, జయ, శ్రీదేవి, మంగ, ఆమని, సిపిఎం నాయకులు దొడ్డ లక్ష్మినారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## హైదరాబాద్ వైద్యశాలలో పలువురిని పరామర్శించిన జారె

*దమ్మపేట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:*
హైదరాబాద్ పర్యటనలో ఉన్న అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ నిమ్స్‌లో చికిత్స పొందుతున్న



పలువురిని శనివారం పరామర్శించారు. ఈ క్రమంలో చంద్రుగొండ మండలానికి చెందిన రాఘవేంద్ర అనే వ్యక్తి అత్యవసర వైద్యం కసం రూ.2.50లక్షలు అవసరం కాగా ఆర్థిక పరిస్థితి బాగాలేనందున వారు ఎమ్మెల్యేను సంప్రదించగా వెంటనే స్పందించి చికిత్సకు అవసరమైన డబ్బులను ఎల్‌ఓసి రూపంలో మంజూరి చేయించి బాధితులకు నేరుగా అందజేశారు. అదే విధంగా అదే వైద్యశాలలో చికిత్స పొందుతున్న దమ్మపేట మండలంలోని గండుగులపల్లి ఉప సర్పంచ్ జూపల్లి ఉపేంద్రబాబును, మరికొందరిని జారె పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## గణపయ్యను దర్శించుకున్న యువనాయకులు వీరాస్వామి

*దమ్మపేట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:*
మండల పరిధిఒని మందలపల్లి తూర్పుబజార్‌లో జరుగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో నియోజకవర్గ యువ రాజకీయ నాయకులు వాడె వీరస్వామి పాల్గొని గణపయ్యను దర్శించుకున్నారు. ఈ క్రమంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపారు. అనంతరం వీరాస్వామి మాట్లాడుతూ గణపతి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, పాడిపంటలతో తలతూగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు అడపా సాయి, భీమా శ్రీనివాస్, పర్సా నాగరాజు పాల్గొన్నారు.



## నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని రోడ్లు, భవనాల మంత్రికి జారె వినతి

*అశారావుపేట రూరల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి



కోమటిరెడ్డి వెంకటరెడ్డిని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శనివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మంత్రి కార్యాలయంలో ఆయనను కలుసుకొని అశ్వారావుపేట నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళా ్లరు. ప్రధానంగా ఇటీవల కురిసన భారీవర్షాలతో దెబ్బతిన్న రోడ్లను మరమ్మత్తులు చేయాలని, పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని వినతి చేసుకున్నారు. జారె వినతులపై సానుకూలంగా స్పందించిన మంత్రి వెంకటరెడ్డి ప్రతిపాదనలు పరిశీలించి త్వరలోనే నిధులు మంజూరి చేసి సహకరిస్తానని అన్నారు.

## లక్ష్మిగణపతి ఆలయంలో అన్నదాన కార్యక్రమం

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:*
పట్టణంలో బస్టాండ్ సెంటర్‌లో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మిగణపతి ఆలయం





వద్ద గణపతి నవరాత్రి ఉత్సవాలను పురష్కరించుకొని శనివారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. లక్ష్మిగణపతి ఆలయంలో 36వ గణపతి నవరాత్రి ఉత్సవాలలో వైభవోపేతంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదే విధంగా స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో సీతారాం సంతాప సభ

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:*
సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో సిపిఎం జాతీయ కార్యదర్శి ఏచూరి సీతారాం సంతాప సభను స్థానిక సిపిఐ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సయ్యద్ సలీమ్ మాట్లాడుతూ సీతారాం ఏచూరి మరణం కమ్యునిష్టు ఉద్యమానికి తీరని లోటు అని అన్నారు. కమ్యునిష్టు పార్టీలో ఆయన కీలక భూమిక పోషించి ఎన్నో కార్మిక చట్టాలు తీసుకురావడానికి కృషి చేసిన మహనీయులని పేర్కొన్నారు. ఆయన పోరాట స్పూర్తితో ముందుకు వెళ్ళాలని కోరారు. ఈ కార్యక్రమంలో గన్నెన రామకృష్ణ, పఠాన్ జలాల్, అబ్బాస్, కలపాల రమేష్, జోసఫ్ రాజు, ఎస్‌కె సైదా, బొత్తయ్య, ఖాదర్, సంజయ్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.







## ఉపాధి రంగ అంశాలపై రాష్ట్ర అధికారులతో చర్చించిన ఎమ్మెల్యే

*అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:*
హైదరాబాద్‌లో చేనేత మరియు హస్తకళ అభివృద్ధి రాష్ట్ర



కార్యాలయంలో జరిగిన సమీక్షలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొని పలు అంశాలపై చర్చించారు. శనివారం అక్కడ జరిగిన కార్యక్రమంలో నిరుద్యోగులకు, యువత, మహిళలకు ఉపాధి కల్పించడం కొరకు తమ ప్రాంతానికి అనువైన ఉపాధిరంగ అంశాలపై చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమావేశంలో జారె చర్చించారు.

## ఏచూరి అంతిమ యాత్రలో పాల్గొన్న పుల్లయ్య

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:*




దేశరాజధాని ఢిల్లీలో శనివారం జరిగిన సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి అంతిమ యాత్రలో జిల్లా నాయకులతో కలిసి జిల్లా సిపిఎం కమిటి సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య పాల్గొన్నారు. ఈ క్రమంలో ఏచూరి భౌతిక కాయాన్ని పుల్లయ్య సందర్శించి రెడ్ సెల్యూట్ నినాదాలతో నివాళులు అర్పించారు.

## యూనివర్సల్‌లో ఘనంగా ఓనం పండుగ

*తల్లాడ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త*
మండల కేంద్రమైన తల్లాడలో గల యూనివర్సల్ విద్యాలయంలో శనివారం ఓనం పండుగను ఘనంగా నిర్వహించారు. కేరళ రాష్ట్రంలో ప్రముఖ పండుగలలో ఒకటైన ఓనం తల్లాడ యూనివర్సల్ విద్యాలయంలో నిర్వహించడం ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించారు. ఉదయం వివిధ రకాల పువ్వులతో పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు, వివిధ రకాల పూలు సేకరించి పూకళం తయారు చేశారు. అనంతరం వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ టికె. ప్రసన్నన్, డైరెక్టర్ మేరీ సోఫియా, మోహన్, రమేష్, నాగేశ్వరరావు, అరుణ, మనీషా, నాగమణి,



కటికి కృష్ణవేణి, స్వర్ణ రోహిణి, సమత, మణి, సిరి, రమ్య, వెంకటమ్మ, లావణ్య, బి జాన్, రమాదేవి, వివిధ ఉపాధ్యాయులు, విద్యా ం ్ ు ల ం పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనోత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి...

## ఎస్సై సూరజ్

*కొణిజర్ల, సెప్టెంబర్ 14,, ప్రభాతవార్త :*

గణేష్ నిమాజ్జనోత్స వాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని స్థానిక కొణిజర్ల ఎస్సై జి. సూరజ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గణేష్ నవరాత్రుల ఉత్స వాలు నిర్వహిసునతన్న భుక్తుల, కమిటీల సభ్యులకు తగు సూచనాదేశాలు తెలియజేసారు. గణేష్ నిమజ్జన వేడుకల దృష్ట్యా శోభాయాన యాత్రలో డీజే సౌండ్ బాక్సు లను ఉపయోగి ంచరాదని. ఎవరైనా ఉపయోగించిన ఎడల అట్టి సౌండ్ బాక్షులను సీజ్ చేయడమే కాకుండా వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకుంటామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగుకుండా ఆయా కమిటీలు




బాధ్యతవహించాలని, విద్యుత్ తీగలను, వచ్చే, పోయే వాహనాలను గమనించుకుంటూ శోభాయాత్రను నిర్వహి ంచుకోవాలని, అశ్లీల నృత్యాలు, మతవిద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలను, అట్టి పాటల్ని ప్రదర్శించరాదని, బాణాసంచా కాల్చుట పూర్తిగా నిషేధమని, నిమజ్జన సమయంలో నీటి వద్ద తగు జాగ్రత్తలు పాటించాలని, నీటి, పరిసరాల వద్దకు చిన్న పిల్లలను రానీయకుండా తగు చర్యలు తీసుకుని, నిమజ్జన కార్యక్రమాన్ని భక్తి శ్రద్దలతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని తెలిపి. ఇట్టి ఆదేశాలను అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపి, గణేష్ నిమజ్జనోత్స వ శుభాకాంక్షలు తెలిపారు.

# మనం చేసే సహాయం మనుషులకు కాదు దేవునికే :డాక్టర్ గొల్లమందల నోవా

### వరద బాధితుల సహాయాన్ని వారి ఇంటికి అందించండి

### వైరా చర్చ్ ఆఫ్ క్రైస్ట్ మిషన్ ఆధ్వర్యంలో 200

### కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందజేత

*కొణిజర్ల, సెప్టెంబర్ 14,, ప్రభాతవార్త :*

మనం చేసే సహాయం మనుషులకు కాదని మన దేవునికేసని భావనతో వరద బాదీతులకు వారి వారి ఇంటికి వెళ్లి సహాయం అందించాలని డాక్టర్ గొల్లమందల నోవా అన్నారు. శుక్రవారం వైరా చర్చ్ ఆఫ్ క్రైస్ట్ మిషన్ డైరెక్టర్ గొల్లమందల నోవా మరియు టీం ఆధ్వర్యంలో ఖమ్మం మున్నేరు వరద బాధిత 200 కుటుంబాలను వారి వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించి నిత్యవసర సరుకులు అందించినారు ఈ సందర్భంగా మిషన్ డైరెక్టర్ మాట్లాడుతూ గత వారం కురిసిన వర్షాలకు మున్నేరు వరద ప్రవాహానికి లోనైన ఖమ్మం పరిసర ప్రాంతాలు సర్వం కోల్పోయి కుట్టుబట్టలు మిగిలి ఆపన్న హస్తం కొసం ఎదురుచూస్తున్నారని, అంతటి కన్నీటి కష్టం లేని మనందరం కూడా చేతనైన సహాయం చేయడానికి ముందుకు రావాలని, అందించే సహాయం చేయడానికి ముందుకు రావాలని, అందించే సహాయం చేయడానికి ముందుకు రావాలని, అందించే సహాయం వరద ప్రభావితవ ప్రాంత రోడ్లపై నుండి కాకుండా, వరద ప్రభావిత ప్రాంత రోడ్లపై నుండి కాకుండా, వరద బాదితుల ఇళ్లకు వెళ్లి వారిని పరామర్శించి వారితో మాట్లాడి అండగా ఉంటామని చెప్పి మనోధైర్యాన్ని కల్పించి సహాయం అందించాలని కోరి, మనం చేసే సహాయం ఏదైనా అది బాదిత కుటుంబాల పేరుతో దేవునికి చేస్తున్నామనే భావనతోనే చేయాలని, చేసిన సాయం ద్వారా మనల్ని దేవుడు అత్యధికముగా ఆశిర్వదిస్తాడని తెలిపి, ఇట్టి కార్యక్రమానికి సాయం అందించేలా అనేకులను పురికొల్పి కృషి చేసిన గొల్లమందల డికెన్స్ కు, ఇతర దాతలకు, తొటి సహకారులకు దేవుని దీవెనలు ఉంటాయని, వారి కొరకు, బాధిత ప్రజలు కొరకు ప్రార్థిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా చర్చ్ ఆఫ్ క్రైస్ట్ మిషన్ సభ్యులు సంగసాని శ్రీనివాస్, ఇస్నేపల్లి శ్రీనివాసరావు, ఐనాలా శ్రీనివాసరావు, గొల్లమందల డికెన్స్, పాపగంటి జిమ్మన్న, కాంపెల్లి సూర్యప్రకాష్, ఇస్నేపల్లి ఏసోడు, పాపగంటి నాగేశ్వరరావు కాంపెల్లి ఇజ్రాయోల్, గొల్లమందల సింహాద్రి, పాపగంటి సుధాకర్, ఇలారపు మురళి, కాంపెల్లి శ్రీను, పాపగంటి వెంకటేష్, తదితరులు ఉన్నారు.



# విద్యార్థులకు సైకిళ్లు అందించిన ఖమ్మం యన్ఆర్ఐ ఫౌండేషన్

*కొణిజర్ల, ,సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :*

మండల పరిధిలో గల పెద్దగోపతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న తల్లిదండ్రులు లేని విద్యార్థులకు ఖమ్మం యన్ ఆర్ ఐ



ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐదు సైకిల్స్ అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మార్కు మాట్లాడుతూ చదువు కోసం తల్లిదండ్రులు లేని విద్యార్థులు సుదూర ప్రాంతం నుండి పాఠశాలకు రావటానికి అసౌకర్యంగా లేకుండా సైకిళ్లు అందించిన ట్రస్టు వారికి ప్రత్యేక అభినందన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యన్ ఆర్ ఐ ఫౌండేషన్ పత్రి ప్రసాద్, సుజాత, ఎన్నారై ఫౌండేషన్ ఖమ్మం అధ్యక్షులు బైనాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి బండి నాగేశ్వరావు, ప్రవాస భారతీయులు దొడ్డపనేని హరినాథ్, బియాని బాబురావు పాఠశాల ఉపాధ్యాయులు మాదినేని నరసింహారావు, కె. రమేష్ షెక్ రంజాన్ విద్యార్డుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మాంటిసోరి స్కూల్ లో ఓనం పండుగ

*కారేపలి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :*

కేరళ ప్రజలు అత్యంత ప్రతిష్టాత్మకంగా, ఉత్సా హభరితంగా జరువుకునే



పండుగ ఓనం. మహాబలి ఆగమనాన్ని పురస్కరించుకొని కేరళ వాసులు ఓనం పండగని అత్యంత వైభవంగా జరుపుకుంటారు. శుక్రవారం రోజున మాంటిపోరి స్కూల్ నందు ఇట్టి పండుగను స్కూల్ యాజమాన్యం పిల్లలతో కలిసి ఘనంగా ఈ ఓనం పండుగను జరుపుకున్నారు. కేరళ సంప్రదాయ దుస్తులను ధరించి నృత్యాలు, ఆటపాటలతో కన్నుల పండుగగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కూలు హెచ్ఎం మినీ జోజో మాట్లాడుతూ ఇలాంటి పండుగలు స్కూల్లో జరుపుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందని తెలియజేశారు.




# క్రైస్తవ సమాజ సంక్షేమమే లక్ష్యం

### - ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్‌కుమార్

*తల్లాడ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త*

రాష్ట్రంలో క్రైస్తవ సమాజ సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటి (ఏఐసిసి) రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్‌కుమార్ అన్నారు. పట్టణ కేంద్రం నందు, నారాయణపురంలో ఏసుక్రీస్తు ప్రార్థనా మందిరంలో ఏర్పాటు చేసిన సేవకుల సమావేశం శనివారం సత్తుపల్లి నియోజకవర్గ కన్వీనర్ మన్నేపల్లి కెనడిరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఎనోష్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్నాసి బాలరాజు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో క్రిస్టియన్ మైనార్టీ కార్పోరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్ దీపక్‌జాన్‌ను నియమించడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. క్రైస్తవ పిల్లలకు ఉన్నతమైన చదువులు చదువుకోవడానికి మైనారిటి స్కూల్స్ ఏర్పాటు చేసి విద్యను అందించడం గొప్ప విషయమని కొనియాడారు. మందిర నిర్మాణాలు, ప్రహరిగోడలు మరమ్మత్తులు కోసం ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయడం పట్ల ప్రత్యేకమైన దృష్టిపెట్టి పాస్టర్లకు గౌరవ వేతనం ప్రకటించాలని, కమ్యూనిటీ భవనం, స్మశాన వాటికలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

**నూతన మండల కమిటీ ఎన్నిక...**

మండల అధ్యక్షులుగా గద్వాల స్టీఫెన్, ఉపాధ్యక్షులుగా ఎం. ఏసుదాస్, ప్రధాన కార్యదర్శిగా గరిడేపల్లి జాన్, కోశాధికారిగా జి. సురేష్, జాయింట్ సెక్రటరీగా కె. ప్రభుదాస్, కార్యవర్గ సభ్యులుగా కె. ఏసురత్నం, ఎం. మోషి, ఎల్. పీటర్‌బాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ టి. ఎబినేజర్, మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్‌రాజు, మాజీ అధ్యక్షులు తేళ్ళూరి సంజీవరావు, ఎం. పరంజ్యోతి, పలువురు దైవజనులు పాల్గొన్నారు.





# జాస్తిపల్లి బీసీ కాలనీలో గణనాధునికి ఘనంగా పూజలు

*ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం*

కామేపల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త: కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో బీసీ కాలనీలో ఏర్పాటు చేసిన గణేశుని మండపం వద్ద శనివారం భక్తులు, గ్రామస్తులు సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో గణనాధునికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్స వ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్స వ కమిటీ ప్రతినిధులు, సభ్యులు, భక్తులు, గ్రామస్తులు ఉప్పతల వెంకన్న, బత్తుల మల్లయ్య, దేవేండ్ల కొండ, దేవేండ్ల అంజన్ కుమార్, తోటకూరి శివయ్య, బత్తుల వెంకటస్వామి, రాయల వీరన్న, దేవుండ్ల యాదగిరి, కోటయ్య, దేవేండ్ల సీతయ్య, ఉప్పతల రాము, గుంజి బాబు, దేవెండ్ల కోటేశ్వరరావు, గుంజి శ్రీను తదితరులు పాల్గొన్నారు.







## శోభాయాత్ర భక్తి శ్రద్ధలతో నిర్వహించండి

### రూ. 44 లక్షలతో గణనాధునికి అలంకరణ

### మహా అన్నదానాన్ని ప్రారంభించిన ఏసిపి, సీఐలు

*సత్తుపల్లి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:*

గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా నవరాత్రులు గణనాధునికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం చివరి ఘట్టమైన నిమజ్జన కార్య క్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో గణనాధుల





శోభాయాత్ర ఘనంగా నిర్వహించుకోవాలని క ల్లూరు ఏసిపి అనిశెట్టి రఘు, సీఐ టి. కిరణ్‌లు ప్రజలను కోరారు. సత్తుపల్లి చివారులో గల ప్రసన్నగణపతి ప్రాంగణంలో (మన గుడి) కార్యక్రమంలో భాగంగా జరుగుతున్నటువంటి 22వ గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా వారు 8వ రోజు జరిగిన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గణనాధుడికి ప్రసన్న గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రూ. 44 లక్షల విలువైన కరెన్సీ నోట్లతో అలంకరణ చేయడంతో భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకున్నారు. దేశ భక్తి, దైవ భక్తి, సామాజిక విలువలతో ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడాన్ని ఏసిపి అనిశెట్టి రఘు, సీఐ కిరణ్‌లు ఉత్సవ కమిటీలను అభినందించారు. స్వామివారి నిమజ్జన యాత్రలో పట్టణంలో ట్రాపిక్ అంతరాయం కలగకుండా గణనాధుల నిమజ్జనాలు నిర్వహించాలని ఉత్సవ కమిటీ నిర్వాహకులకు ఏసిపి, సిఐలు సూచించారు. అనంతరం డిఏవి స్కూల్ విద్యార్థులచే సాంస్కృతిక నృత్య ప్రదర్శలు నిర్వహించారు. ఉత్సవ కమీటీ నిర్వాహకులు కూసంపూడి శ్రీనివాసరావు, గాదిరెడ్డి రాంబాబురెడ్డి, దార ఏకాదశ మూర్తి, క్రాంతి కుమార్, రవి రాజు, నరేందర్‌రెడ్డి, రాజారత్నం చారిలు భక్తులకు సేవలందించారు.

**మహా అన్నదానాన్ని ప్రాంరభించిన ఏసిపి, సీఐలు :**

పట్టణంలోని కోదండ రామాలయం ఆలయ ప్రాంగణంలో ఆర్యవైశ్య సంఘం,వాసవి క్లబ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 15వ వాసవి గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కల్లూరు ఏసిపి అనిశెట్టి రఘు, సిఐ టి. కిరణ్‌లు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి రోజు గణనాధున్ని రోజుకో అలంకరణ చేస్తూ ప్రత్యేక పూజలు చేస్తున్నారు.

మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ, సోమిశెట్టి శ్రీధర్, వాసవి క్లబ్ సత్తుపల్లి (గేటర్ అధ్యక్షుడు పసుమర్తి గోపాలరావు, కమిటీ కో కన్వీనర్ రతికంటి సత్యబాబు ఆధ్వర్యంలో శనివారం లక్షలాది రూపాయల కరెన్సీతో స్వామివారిని అలంకరించారు. ఈ అలంకరణ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకొని తీర్ధ,ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మండపంలో కమిటీ వారి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, మగవారి కౌంటర్‌ను కల్లూరు ఎసిపి అనిశెట్టి రఘు ప్రారంభించగా, మహిళల కౌంటర్‌ను సిఐ టి. రఘు ప్రాంరభించి స్వయంగా వారికి అన్న ప్రసాదాన్ని అందించారు.

గణనాధుడిని లక్షలాది రూపాయలతో అలంకరించి నిత్యంపూజా కార్యక్రమాలు చేస్తూ స్వామివారి సన్నిధిలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న మండల ఆర్యవైశ్య, వాసవిక్లబ్ నిర్వాహకులను ఏసిపి రఘు, సీఐ కిరణ్‌లు అభినందించారు. శనివారం ఉత్సవ కమిటీ నిర్వాహకులు దాదాపు 4 వేల మంది భక్తులకు గణేషుని ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్నదాన కార్యక్రమమాన్ని నిర్వహించారు.




## గంగమ్మ ఒడికి గణపయ్య

### - ఊరేగింపుగా గణేష్ నిమజ్జనం

### - అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎఎంసి చైర్మన్

### - గణపతి విగ్రహాన్ని బహుకరించిన లక్కినేని రమేష్

*కల్లూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త*

కల్లూరు మండలం, కిష్టయ్య బంజర్ గ్రామపంచాయితీ పరిధిలో రామడుగు పురుషోత్తమాచారి, ఎల్లంకి సూర్య, మాజీ గ్రామ పంచాయితీ



వార్డు సభ్యులు కంభంపాటి పుల్లాచారి, సత్తెనపల్లి శ్రీరాములు ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి నవరాత్రులను పురస్కరించుకుని శనివారం వీరబ్రహ్మేంద్రనగర్‌లో గణపతి మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, పోలీస్ ఎస్సై షాకీర్, లక్కినేని రమేష్ తదితరులు మేళతాళాలతో, కోలాటాలతో, రంగులు విరజిల్లుతూ విగ్రహాన్ని ఊరేగిస్తూ గణనాధునిని గంగమ్మ ఒడికి చేర్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రామడుగు సురేంద్ర శర్మ, ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ధరావత్ మోహన్ నాయక్, నోటి కృష్ణారెడ్డి, ఎస్‌కె. ఉస్మాన్, తురాబ్ అలీ, ఉబ్బన శ్రీను, నారుమండ్ల బాబురావు, కాలనీ వాసులు పోతుగంటి తిరుమలాచారి, లక్ష్మి దంపతులు తదితరులు ఆ భగవంతుని కృపాకటాక్షాలు కలగజేయాలని గణనాధునికి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు చింతోజు నాగభూషణాచారి, ముచ్చర్ల వేణుమాధవ్, శివాజీ, పోతుగంటి తిరుమలాచారి, పోతుగంటి అర్జునచారి పాల్గొన్నారు.

## వరద బాధితులకు రూ. 32 వేలు ఆర్దిక సాయం

### యువ సేవా సమితి ఆధ్వర్యంలో బియ్యం,నిత్యవసర సరుకులు వితరణ

### సహాయం అందజేసిన దాతలకు ఎమ్మెల్యే అభినందనలు

*సత్తుపల్లి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రమైన ఖమ్మంలో ఇటీవల కురిసిన వర్షాల ప్రభావం మూలంగా వరద తాకిడికి గురైన ప్రజలను ఆదుకునేందుకు మానవతా దృక్పధంతో ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్‌లు తాము సైతం అంటూ సత్తుపల్లి పట్టణంలో పెద్ద, చిరు వ్యాపారస్తులు మరియు పలు స్వచ్ఛంధ సంస్థలను ఆశ్రయించి విరాళాలు సేకరించడం జరిగింది. సత్తుపల్లి పట్టణంలోని పోస్టాఫీస్ దగ్గరి నుండి పాత సెంటర్ వరకు అన్ని దుకాణాలు తిరిగి వరద బాధితులకు సహాయార్థంగా విరాళాలు సేకరించచడం జరిగింది. గత రెండు రోజుల నుండి వరద బాధితులకు ధన, వస్తు రూపేనా సేకరించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ నిధికి ఇవ్వడానికి ఎమ్మెల్యే డా. రాఘమయి సమాయాత్తం అవుతున్నారు. విరాళాల సేకరణతో ఆమె వెంట మున్సిపల్ వైస్‌చైర్ పర్సన్ తోట సుజలారాణి, ఉపఎంసి చైర్మన్ దోమ ఆనంద్, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, కౌన్సిలర్లు గ్రాండ్ మౌలాలి, దూదిపాల రాంబాబు, కంటె నాగలక్ష్మి, పద్మావతి జ్యోతి, కాంగ్రెస్ నాయకులు పింగళి శామ్యుల్, కమల్ పాషా, మలిరెడ్డి మురళీ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ఎమ్మెల్యేకు నగదు, నిత్యవసర సరుకులు అందజేత :

ఖమ్మం పట్టణంలో ఇటీవల కురిసిన వర్షాల ప్రభావానికి ముంపుకు గురైన బాధిత కుటుంబాలకు సహాయం అందించడానికి మండలంలోని గౌరిగూడెం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో రూ. 32 32 వేల నగదు సేకరించి ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్‌కు అందజేయడం జరిగింది. అదే విధంగా యువ సేవా సమితి ఆధ్వర్యంలో మన ఖమ్మం మనం అంటూ వరద బాధితులకు 10 క్వింటాల బియ్యాన్ని మరియు నిత్యవసర సరుకులను సేకరించి ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్‌కు శనివారం యువ సేవా సమితి అందించడం జరిగింది. ఎంతో మానవతా దృక్పధంతో వరద బాధితులను ఆదుకోవడానికి ధన, వస్తు రూపేన ఇవ్వడానికి ముందుకు వచ్చిన గౌరిగూడెం కాంగ్రెస్ నాయకులు మరియు యువ సేవా సమితి సభ్యులకు, పట్టణంలోని చిరు , బడా వ్యాపారులకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ దంపతులు కృతజ్ఞతలు తెలియజేశారు.



## బొమ్మరిల్లులో సరస్వతి తల్లి పూజా కార్యక్రమం

*కల్లూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త*

కల్లూరు సమీపంలో చంద్రుపట్ల రోడ్డులోని బొమ్మరిల్లులో గణేశుని నవరాత్రుల సందర్భంగా శనివారం సరస్వతి తల్లి పూజా కార్యక్రమం గణేష్ మండపం నందు పిల్లలు, పెద్దలు, మహిళలు సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు మట్టూరి జనాం ధనరావు, టెక్నో షాప్ అధినేత నాగిరెడ్డి, వేణుగోపాల్, నవీన్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి కోలాట పోటీల్లో ఎడ్ల బంజరకు మూడవ స్థానం

*పెనుబల్లి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త*

జిల్లా స్థాయి కోలాట నృత్య పోటీల్లో మండల పరిధిలోని ఎడ్ల బంజర్ కోలాట బృందం మూడవ స్థానం సాధించి నగదు బహుమతిని అందుకుంది. సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి కోలాట పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మూడో స్థానంలో నిలవడం పట్ల మండల ప్రముఖులు, గ్రామ పెద్దలు కోలాట బృందాన్ని అభినందించారు. అంతరించిపోతున్న జానపద సంస్కృతి సాంప్ర దాయాలను నేటి తరానికి పరిచయం చేస్తూ భక్తి భావంతో చేసి కోలాటం నృత్య ప్రదర్శన ఎంతో మంది ఆకర్షిస్తుందని మండల కాంగ్రెస్ నాయకులు సోమరాజు సీతారామారావు అన్నారు. ప్రతిభ కనబరిచిన కోలాటం మాస్టర్ బాలు, టీం లీడర్ దత్త కిషోర్‌లను గ్రామ పెద్దలు ఎడ్ల సుబ్బారావు, తోట వెంకట రామారావు (టివిఆర్), జంపా వేణు బాబు, గోపిశెట్టి సుబ్బారావు తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కోలాట బృందం సభ్యులు, గ్రామస్థులు, పలువురు పాల్గొన్నారు.



## శ్రీ కోదండ రామాలయాన్ని దర్శించుకున్న మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే రాగమయి

*పెనుబల్లి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త*

గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శనివారం సాయంత్రం పెనుబల్లి శ్రీ కోదండ రామాలయాన్ని సందర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భక్తులు మంత్రికి, ఎంఎల్ఏ కి ప్రత్యేక ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చీకటి రామారావు, కీసర శ్రీనివాసరెడ్డి, బొర్రా కోటేశ్వరరావు, పొట్లపల్లి వెంక టేశ్వరరావు, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# తెలంగాణ పోరాట చరిత్రను పాఠ్యాంశాలుగా చేర్చాలి

**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు హేమంతరావు డిమాండ్**

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:*

తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను నేటి తరాలకు తెలియజేసేందుకు విద్యార్థుల పాఠ్యాంశాలలో ప్రభుత్వం చేర్చాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బాగం హేమంతరావు డిమాండ్ చేసారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా శనివారం నేలకొండపల్లిలోని తెలంగాణ సాయుధ పోరాటయోధుడు స్వర్గీయ కర్నాటి కృష్ణయ్య స్థూపం



వద్ద చిత్రపటంకు ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాగం హేమంతరావు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఘట్టాలను నేటి తరలాకు తెలియజేసి భవిష్యత్ పోరాటాలకు సిద్దం చేసేందుకే తెలంగాణ సాయుధ పోరాట ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. నైజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ పాలనలో తెలంగాణ ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. అరాచకం రాజ్యమేలిందన్నారు. వెట్టి చాకిరికి వ్యతిరేకంగా కమ్యూనిస్టులు పోరాటం సాగించారని ఆయన చెప్పారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను బిజేపి వక్రీకరిస్తున్నదని, మత పరమైన పోరాటంగా చిత్రీకరి ంచే ప్రయత్నం చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాదు, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్ మహ్మద్‌మౌలానా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్మల జితేందర్‌రెడ్డి, యర్రా బాబు, ఏపూరి లతాదేవి, పోటు కళావతి, నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి కర్నాటి భానుప్రసాదు, సహయ కార్యదర్శిలు పాల్తియా శ్రీనివాస్, మారిశెట్టి వెంకటేశ్వరరావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, సహయ కార్యదర్శిలు మామిండ్ల శ్రీనాథరెడ్డి, మల్లెబోయిన ఉపేందర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికెల రామకృష్ణ, మండల సిపిఐ నాయకులు నంబూరి నారాయణ, కాశబోయిన అయోధ్య, చెన్నబోయిన మల్లయ్య, రాధాకృష్ణ, భూక్య రాములు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మధుకాన్ షుగర్స్‌లో గణపతి హోమం, రుద్రాభిషేకాలు

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:*

గణేష్ నవరాత్రోత్సవాలలో భాగంగా ఎనిమిదవ రోజైన శనివారం



అమ్మగూడెం గ్రామం వద్ద గల మధుకాన్ షుగర్స్ అండ్ పవర్ ఇండస్ట్రీ ఫ్యాక్టరీ నందు ఆఫ్యాక్టరీ మేనేజింగ్ డైరక్టర్ నామా కృష్ణయ్య గణపతి హోమం, రుద్రాభిషేకం పూజలు ఘనంగా నిర్వహించారు. రైతులు పాడిపంటలతో సస్య శామ లం గా ఉండాలని కోరుతూ హోమం నిర్వహిస్తున్నట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆఫ్యాక్టరీ ఉద్యోగులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కామేపల్లిలో గణపయ్యకు విశేష పూజలు

**ఎంపి సెంటర్ మండపం వద్ద మహా అన్నదానం**

*కామేపల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:*

కామేపల్లి ఎంపీ సెంటర్‌లో గణపయ్యకు శనివారం ఉత్సవ కమిటి, భక్తులు విశేష పూజలు నిర్వహించారు. 8వ,రోజు సాంప్రదాయ బద్ధంగా భక్తిశ్రద్ధలతో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన



కార్యక్రమంను అత్యంత వైభవంగా నిర్వహించారు. గత 37 సంవత్సరాలుగా నిర్విఘ్నంగా సాగుతున్నగణేష్ నవరాత్రి ఉత్సవాలు ఈ ఏడాది మరింత ఘనంగా నిర్వహిస్తున్నారు. అనంతరం సుమారు 1000 మందికి మహా అన్నదానం చేశారు. ఎనిమిది రోజులుగా నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాలతో ఈ ప్రాంతమంతా ఆధ్యాత్మిక చింతనతో నిండిఉంది. గణేష్ ఉత్సవ కమిటీ కన్వీనర్ మహంకాళి రామ నర్సయ్య గుప్తా నేతృత్వంలో జరిగిన కార్యక్రమాల్లో అన్నదాన కార్యక్రమాన్ని విద్యుత్ శాఖ డిఈ కొర్ర హీరాలాల్ ప్రారంభించగా మండల వైద్యాధికారి నెల్లూరి చందన, ప్రముఖులు, మాజీ సర్పంచ్ ఏ.రాందాస్ నాయక్, మాజీసొసైటీ డైరెక్టర్ అంతోటి అచ్చయ్య, మాజీ సర్పంచ్ అజ్మీర అర్జున్ నాయక్, గ్రామపెద్దలు భాగం రంగారావు, భాగం రామారావు, బదావత్ శ్రీను తో పాటు కమిటీ సభ్యులు నాగు బండి హనుమంతరావు, మహంకాళి వినయ్ కుమార్, పూజల శివకృష్ణ, సాయికుమార్, సతీష్, మంజునాథ్, సుమంత్, స్వర్ణకుమార్, సాగర్, యుగంధర్, నరేష్, రమేష్, నాగ సూర్య ప్రసన్న, కోటగిరి రాము, అజ్మీర రమేష్, సిహెచ్‌వో సుధారాణి, స్టాఫ్ నర్సు పుష్పలత, ఎల్‌టి కల్లూరి ఉమామహేశ్వరావు, హెల్త్ అసిస్టెంట్ గోవిందా తిరుమలయ్య, కేసగానినాగయ్య, గాదె నాగయ్య, గాదె కృష్ణ, కేసగాని శ్రీనివాస్, బంధం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.








# సీతారాం ఏచూరి బాటలో పయనిస్తాం

**జిల్లా సీపీఎం నాయకులు దుగ్గి కృష్ణ**

*కామేపల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:*

కామేపల్లి మండల కేంద్రంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం



సిపిఎం పార్టీ జాతీయ నాయకులు సీతారాం ఏచూరి సంతాప కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు కలలు కన్నా సమాజం కోసం నిరంతరం శ్రమిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అదే విధంగా పింజరమడుగు గ్రామంలో కూడా సీతారాం ఏచూరి సంతాప కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ, వింజం నాగభూషణం, మండల నాయకులు బాధావత్ శ్రీనివాస్, భాగం రామారావు, ఏర్పుల శాంతయ్య, తాళ్లూరి జనార్ధన్, శ్రీహరి, బావ్ సింగ్, కాటినేని కృష్ణమూర్తి, కిన్నెర రామచంద్రయ్య పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

**పాల్గొన్న చిత్తారు సింహాద్రి యాదవ్,ఎస్‌కె ఫత్తే మహమ్మద్**

*కామేపల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పండితాపురం బస్టాండ్ సెంటర్, గ్రామంలోని డిబి సెంటర్లోని గణేష్ మండపాల వద్ద ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు బ్రహ్మాండంగా జరుగుతున్నాయి. శనివారం పూజ అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా డిసిసిబి డైరెక్టర్



మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్‌కె ఫత్తే మహమ్మద్, జిల్లా అఖిలభారత యాదవ అధ్యక్షులు చిత్తారి సింహాద్రి యాదవ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ఇప్పటివరకు గణేష్ మండపాలలో కులాలు, మతాలు. రాజకీయాలకతీతంగా ఉత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఇదేవిధంగా సోమవారం జరిగే ఊరేగింపు కార్యక్రమాన్ని నిమజ్జన కార్యక్రమాన్ని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని యువకులను ఉద్దేశించి చెప్పారు. అనంతరం ఉత్సవ నిర్యాహకులను అభినందించి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బండారు ప్రభాకర్, జక్కంపూడి వెంకటేశ్వర్లు, బద్దల శేఖర్, మేకల మహేష్ బాబు, బానోతు నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, శీలం పుల్లయ్య, చల్ల మల్లయ్య, కేత బోయిన వెంకటేష్, కేత బోయిన రాంబాబు, పల్లపు ప్రతాప్, అంబడిపూడి వెంకటయ్య, నాగండ్ల జగ్గయ్య, చింతల వెంకయ్య, రాయల నాగ శంకర్, దాసరి గురేష్, సతీష్, ఆర్.ఎం.పి ఎస్.కె మస్తాన్, పి.ప్రసాద్, బి.వినయ్, సురేష్, పల్లె సంగయ్య, భరత్ యాదవ్, వీరబాబు పాల్గొన్నారు.

# క్రీడల్లో జిల్లా , రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలి

**- ఇంటర్నేషనల్ కబడ్డీ పోటీల్లో సాయియాదవ్ ప్రతిభ**

**- మంత్రి పొంగులేటి పుష్పగుచ్చంతో ప్రశంస**

*ముదిగొండ సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :*

గ్రామీణ ప్రాంతాల్లో యువత విద్యతోపాటు క్రీడల్లో రాణించి జిల్లా , రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచారా శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వాగదాని కన్నయ్య తనయుడు సాయికృష్ణ యాదవ్ నేపాల్ లో జరిగిన ఇంటర్నేషనల్ కబడ్డీ పోటీల్లో గెలుపొంది సిల్వర్ మెడల్ పతకాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా శనివారం మంత్రి విజేత సాయియాదవ్‌ను పుష్పగుచ్చంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో పొంగులేటి క్యాంప్ ఇన్‌చార్జ్ దేవరపల్లి అనంతరెడ్డి ,మండల మాజీ సేవాదళ్ అధ్యక్షుడు ఊరుకొండ రాజు, నాయకులు ఖాశీం, బాబు, బసవయ్య పాల్గొన్నారు.



# వర్షాకాలం వస్తే లోలెవల్ బ్రిడ్జిపై రాకపోకలు బంద్





**వాగు ఉధృతితో డబుల్ బెడ్ రూం ఇళ్లకు ప్రమాదం**

**మంత్రి హైలెవల్ బ్రిడ్జి మంజూరు చేయండి....**

**ఏళ్లు గడుస్తున్నా పట్టించుకోని వైనం**

**ప్రమాదాలు జరిగితేనే స్పందిస్తారా..**

**కారేపల్లి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త ః**
కారేపల్లి మాదారం గ్రామాల మధ్యగల పేరు పల్లి గ్రామ సమీపంలో బుగ్గ వాగు పై కొన్ని సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన లో లెవెల్ బ్రిడ్జి తరచుగా వరద ఉధృతికి ఏర్పాటుచేసిన పిల్లర్ల చుట్టూ మట్టి కొట్టుకుపోయుంది దీనికి తోడు బ్రిడ్జి పైన వేసిన స్లాబ్ రంధ్రాలు పడి వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందిప సవత్సరాల తరబడి రహదారి మార్గం పై వర్షా కాలం వచ్చిందంటే బుగ్గవాగు ఉధృతితో వాహనాల రాకపోకలు నిలిచిపోవడం విదితమే. హైలెవల్ బ్రిడ్జి ఏర్పాటు చేసి ప్రతిపాదనలు పంపినా ఎవరూ పట్టించుకోవడంతో 20 గ్రామాల ప్రజలకు తీవ్ర ఇబ్బంది కరంగా మారింది. ముగ్గురు జిల్లా మంత్రులు ఈ సమస్యను పరిష్కరించాలని సంబందిత గ్రామాల ప్రజలు ఎదురుచూస్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కారేపల్లి మాదారం ప్రధాన రహదారి మార్గంలో పేరుపల్లి సమీపం వద్ద బుగ్గవాగుపై లోలెవల్ బ్రిడ్జి ఏర్పాటుచేసి సంవత్సరాలు దాటుతుంది. ప్రతి ఏడాది వర్షాకాలంలో బుగ్గవాగు ఉధృతి తీవ్రంగా ఉండటంతో బ్రిడ్జిపైన 5 అడుగుల వరదనీరు ప్రవహిస్తూ ఉంటుంది. దీంతో ఈ రహదారి మార్గంలో నడిచే వాహనాల రాకపోకలు వరద ప్రవాహం తగ్గేంతవరకు నిలిచిపోతాయి. ఈ మార్గం ద్వారానే చిన్నంగలగడ్డ ఒడ్డు గూడెం, చిన్న కుట్టుగూడెం, నిజాంపేట, మహబూబా బాద్, ప్రధన రహదారి మార్గానికి వందలాది వాహనాలు ప్రతి నిత్యం తిరుగుతూ ఉంటా యి... అదేవిధంగా ఖమ్మం మాదారం గ్రామా ల మధ్య 8 ట్రిప్పులు ఆర్టీసీ బస్సు తిరుగుతూ ఉంటుంది గతంలో ఇదే మార్గంలో గుంపె ళ్లగూడెం గ్రామ సమీపంలో నక్కలవర్రె వాగు వద్ద ప్రమాదం జరిగి ఇరువురు మృతి చెందిన విషయం విదితమే. ఈ సంఘటన జరిగిన తరు వాతనే అదికారులు అప్రమత్తమై రూ. 25 లక్షలకు పైగా నిదులు మంజూరి చేయడంతో నక్కలవర్రెపై హైలెవల్ బ్రిడ్జి ఏర్పాటుచేసారు. ప్రమాదాలు జరిగితేనే అధికారులుగానీ, రాజకీయ పార్టీలు గానీ ప్రజా ప్రతినిధులు గానీ స్పందిస్తారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రతి నిత్యం తిరిగే వాహ నదారులు వర్షాకాలం ఇబ్బందులు పడు తున్నా ఎవరూ పట్టించుకోకపోవడం విచా రకరం. గత పది రోజులుగా భారీ వర్షాలు కురుస్తుం డటంతో వాగు పక్కనే గల డబుల్ బెడ్రూం లబ్ధిదారులు ఆందోళన చెందుతు న్నారు. ఇకపోతే లోలెవల్ బ్రిడ్జి ఉండటంతో బుగ్గవాగు సమీపంలోనే డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదా రులకు ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి అప్పగించారు. దీంతో ప్రతి ఏడాది సంబంధిత లబ్ధిదారులను సురక్షిత ప్రాంతానికి తరలించే క్రమంలో అధికా రులు అప్రమత్తం అవుతారు. ఇన్ని సమస్యలు ఎదుర్కొంటున్న ఈ ప్రాంతంలో హై లెవల్ బ్రిడ్జి ఏర్పాటు అవసరం ఎంతైనా ఉంది. దీనికి సంబంధించి పలుమార్లు ఎంఎల్ఎ ప్రజాప్రతి నిధులకు ఈ ప్రాంత ప్రజలు విజ్ఞాపన పత్రాలుకూడా అందజేసిన ఎవరూ పట్టిం చుకోలేదు ఇప్పటికైనా బాదిత గ్రామాల ప్రజల కు అందుబాటులో ఉంటేవిధంగా ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క జిల్లా మంత్రులైన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వ రరావు జోక్యం చేసుకుని బ్రిడ్జినిర్మాణానికి సహకరించాలని మండల వాసులు కోరుతున్నారు.



## మరమ్మతు పనులను ముమ్మరంగా చేపట్టండి

**-మంత్రి పొంగులేటి అధికారులకు ఆదేశాలు**

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్తః**
వరదలతో దెబ్బతిన్న ట్రాన్స్ఫార్మర్‌లను మరమ్మతులు చేపట్టాలని, విద్యుత్ వైర్‌లను, విద్యుత్ స్థంబాల ఏర్పాటు పనులను ముమ్మరంగా చేపట్టాలని, ధ్వంసమైన రోడ్లు, కలవర్టుల మరమ్మత్తు పనులను, దెబ్బతిన్న కాలవల పనులను యుద్దప్రాతిపధికన పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆధేశించారు. వరదల వలన ఇళ్ళు కోల్పోయిన బాధితులకు ఉందిరమ్మ ఇళ్ళు నిర్మించి ఇస్తామని, పంట నష్టపరిహారం చెల్లిస్తామని ఆయన చెప్పారు. శనివారం కట్టుకాచారం గ్రామంను ఆయన సందర్శించారు. వర్షాలు, వరదల వలన దెబ్బతిన్న ప్రదేశాలను, దెబ్బతిన్న ట్రాన్స్పార్మర్‌లను, రోడ్లను, కాలువలను ఆయన పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని వివిద ప్రభుత్వ శాఖల అధికారులకు ఆయన చెప్పారు. అనంతరం స్థానిక విలేకరులతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వర్షాలు, వరదలు వలన రాష్ట్రంలో జరిగిన అపార నష్టంను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో తాను కల్సి డిల్లీ వెళ్ళి ప్రధానమంత్రి నరేంద్రమోడికి వివరిస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రేస్ నాయకులు మద్దినేని బేబి స్వర్ణకుమారి, నెల్లూరి భద్రయ్య, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా కాంగ్రేస్ ఎస్సీ సెల్ చైర్మన్ బొడ్డు బొందయ్య, కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, డాల్డా చైర్మన్ కొర్లకుంట నాగేశ్వరరావు, మండల కాంగ్రేస్ నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, కడియాల నరేష్, ఏటుకూరి పుల్లయ్య, ఆరెకట్ల గురవయ్య, చిట్టూరి అచ్చయ్య, బోయపాటి రాంబాబు, బోయిన వేణు, ఈవూరి శ్రీనివాసరెడ్డి, బోయపాటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పక్కా ప్రణాళిక... పకడ్బందీ ఏర్పాట్లు

**- పోలీస్ కమిషనర్ సునీల్‌దత్**

**క్రైం ఖమ్మం సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :**



గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగింపు దశకు వచ్చిన నేపథ్యంలో నిమజ్జనాన్ని పురస్కరించుకొని పక్కా ప్రణాళికతో పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ వెల్లడించారు. శనివారం నగరంలోని కాల్వొడ్డు మున్నేరు వద్ద జరిగే నిమజ్జన ప్రాంతాన్ని నగర పాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, మేయర్ పునుకొల్లు నీరజతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. స్తంభాద్రి ఉత్సవ కమిటీ సహకారంతో శోభాయాత్ర నిమజ్జన సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నగరంలోని కంట్రోల్‌రూమ్ కు సిసి కెమెరాలను అనుసంధానం చేస్తూ పటిష్ట పోలీస్ బందోబస్తు తో ఏర్పాట్లు ఉండాలని అక్కడికక్కడే ఆదేశించారు. ప్రధానంగా రాత్రివేళను దృష్టిలో పెట్టుకొని ఫ్లడ్‌లైట్లు క్రేన్లు ఆయా మార్గాల్లో భారీకేడింగ్ విషయాల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ఎక్కడా ఇబ్బందులు రాకుండా ప్రశాం తంగా నిమజ్జనం జరిగే విధంగా ప్రతిఒక్కరూ సహకరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్లు నరేష్‌కుమార్, ప్రసాద్‌రావు, టౌన్ ఎసిపి రమణమూర్తి, ఇన్‌స్పెక్టర్లు రమేష్, మోహన్‌బాబు, సాంబశివరావు, స్తంభాద్రి ఉత్సవకమిటీ నిర్వాహకులు, విద్యాసాగర్, వినోద్‌లాహోటి పాల్గొన్నారు.

## గణపతి ఉత్సవాల్లో కుంకుమ పూజ

**ఖమ్మం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:**
గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సూర్యనగర్ కాలనీలో శనివారం ఘనంగా కుంకుమ పూజ కార్యక్రమాన్నినిర్వహించారు. ఉత్సవ కమిటీ బానోతు రామకోటి, బ్రహ్మాచారి, రాజేంద్రప్రసాద్, గుమ్మల శ్రీను, గోపి, రాంబాబు, సత్యనారాయణ,సుధాకర్, మంజు చౌదరి ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శాస్త్రోక్తంగా బ్రాహ్మణులచే ఉదయం సాయంత్రం పూజలు నిర్వహిస్తున్నారు. ఈ కుంకుమ పూజ కార్యక్రమాన్ని మానవ హక్కుల పరిరక్షణ కమిటి జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ తోటకూర అంజమ్మ, బత్తుల నేతృత్వంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా మండపాల్లో భక్తికి సంబంధించిన పాటలనే వేయడం డిజే సంస్కృతికి దూరంగా ఉండటం విశేషం.గణపతి పూజలో పాల్గొన్న భక్తులకు తీర్ద ప్రసాదాలు అందిస్తున్నారు. మహిళలచే ప్రదర్శించిన కోలాట కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

## ఎంబిబిఎస్ సీట్లను స్థానికత కోల్పోయిన విద్యార్థులకు కేటాయించాలి

**హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలి**

**ఖమ్మం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:**
తెలంగాణ నీట్ 2024 ఎంబిబిఎస్ అడ్మిషన్లలో స్థానికత కోల్పోయిన విద్యార్థులకు హైకోర్టు ఆదేశాలను అనుసరించి తక్షణమే సీట్లు ఇవ్వాలని పలువురు విద్యార్థిని, విద్యారు ్ధలు, వారి తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో విద్యార్థులు అక్షర, జాంబవి, లిఖిత, ఉపాసన, శ్రీజ తదితరులు మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణ నీట్ 2024 ఎంబిబిఎస్ అడ్మిషన్లలో భాగంగా నోటిఫికేషన్ సమయంలో లేని నిబంధనలను 2024 జులై 19న జీవో ఎంఎస్ నెం.33 ద్వారా తెలంగాణలో పుట్టి పెరిగి, తెలంగాణలో నివాసం ఉంటున్న లోకల్ అభ్యర్దులకు దారుణమైన అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.స్థానికత ప్రధానంగా పరిగణలోకి తీసుకొని రాష్ట్రపతి ఉత్తర్వులకు



విరుద్దంగా తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రాలో చదివిన తెలంగాణ విద్యార్థులకు తెలంగాణలో అవకాశం కల్పించడం లేదని ఆవేదన వెల్లిబుచ్చారు. గడిచిన నాలుగు సంవత్సరాలు ఎక్కడ చదివితే అక్కడ స్థానికులుగా పరిగణిం చేవారని వరుసగా 9,10,11 తరగతులు వరుసగా తెలంగాణ రాష్ట్రంలో చదివితేనే స్థానికులుగా పరిగణించబడుతుందని 9కంటే ముందు ఎక్కడ చదివారు అనే దానిని పరిగణంలోకి తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకటి నుంచి 9వ తరగతి వరకు చదివిన విద్యార్థులను స్థానికులుగా పరిగణిస్తారని అలా కాకుండా 10,11,12 తరగతులను పరిగణంలోకి తీసుకొని తెలంగాణ విద్యార్థులకు అన్యాయం చేయడం బాధకరమన్నారు. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను తక్షణమే అమలు చేసి ఆంధ్రాలో నీట్ చదివిన విద్యార్థులకు తెలంగాణలో ఎంబిబిఎస్ సీట్ల అడ్మిషన్లు పొందేందుకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో హరి, శృతి, పల్లవి, నాగమణి, మాధవి, హని పాల్గొన్నారు.

## కేటీపీఎస్ బూడిదను తరలించేందుకు కాంట్రాక్టర్‌ల కొరకు ధరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం, ప్రభాతవార్త :



2024 -2025 సంవత్సరమునకు గాను కేటీపీఎస్ నుంచి వెలువడుతున్న బూడిదను (ఏఎస్‌హెచ్) తరలించుటకు పాల్వంచ కాలుష్య ప్రభావిత ప్రాంతం (కరకవాగు, పునుకుల, పుల్లాయిగూడెం, సూరారం గిరిజన అభ్యర్థుల నుంచి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ శనివారం ఒక ప్రకటనలో తెలపారు. కావున అట్టి కేటీపీఎస్ 5,6,7 నుంచి వెలువడుతున్న బూడిదను (ఏఎస్‌హెచ్) తరలించుటకు అభ్యర్థుల నుంచి ఈ నెల 25 సాయంత్రం 5 గంటల వరకు భద్రాచలం, కేటీపీఎస్ పాల్వంచ కార్యాలయంలో అన్ని పనిదినాలలో రూపొందించబడిన ధరఖాస్తు ఫారంలో ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలుపుతూ, ధరఖాస్తు ఫారం కేటీపీఎస్ పాల్వంచ ఐటిడిఏ భద్రాచలం ఆఫీసు నందు పొందగలరని ఆయన కోరారు. ఇతర వివరాల కొరకు కేటీపీఎస్ పాల్వంచ 9490612556,9490612557, ఐటిడిఏ భద్రాచలం 9441507135 ఫోన్ నెంబర్‌లకు సంప్రదించాలని ఆయన అన్నారు.

## రామయ్య సేవలో జిల్లా ఎస్పీ రోహిత్

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని శనివారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి మర్యాదపూర్వకంగా మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

## నిత్యాన్నదానం నిమిత్తం విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా చిలంకూరు వాస్తవ్యులు దేవినేని శ్రీరాములు, బ్రాహ్మణి దంపతులు రూ.50వేల విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్నిదేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబాకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.

## బాలాజీనగర్‌లో వినాయక మిత్రబృందం కమిటీ ఆధ్వర్యంలో దీపోత్సవం

జనగామ టౌన్, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :

జనగామ జిల్లాకేంద్రంలోని బాలాజీనగర్‌లో వినాయక మిత్రబృందం కమిటీ ఆధ్వర్యంలో శనివారం దిపోత్సవం కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండపం వద్ద గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు. కాలనీలోని ప్రజలంతా కూడా భక్తిశ్రద్ధలతో ప్రత్యేకపూజలు నిర్వహిసు _న్నారు. ఇందులో భాగంగా శనివారం దీపోత్సవం కార్యక్రమాన్ని శివలింగం, ఓం, స్వస్తిక్ ఆకారాలలో పూలను ప్రతిమలను అలంకరించి దీపాలు వెలిగించిన కాలనీ వాసులు దీపారాధన నిర్వహించారు.

## డిగ్రీ ప్రవేశానికి గడువు పెంపు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీలో ప్రవేశానికి గడువును ఈ నెల 30 వరకు యూనివర్సిటీ అధికారులు పొడిగించినట్లు భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.కే.జాన్‌మిల్టన్, కో.ఆర్డినేటర్ డా.ఎం.కిరణ్‌కుమార్ శనివారం ఒక పత్రిక ప్రకటనలో తెలియజేశారు. ఇంటర్, ఒకేషనల్, ఐటిఐ, డిప్లమా, ఓపెన్ ఇంటర్, ఇలా తత్సమాన అర్హత కలిగినటువంటి ఆసక్తి గల అభ్యర్థులు సెప్టెంబర్ 30 లోగా అప్లై చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా డిగ్రీ మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం చదువుతున్నటువంటి విద్యార్థులు రెండవ సంవత్సరం, మూడవ సంవత్సరానికి ట్యూషన్ ఫీజు చెల్లించటానికి చివరి తేదీ సెప్టెంబర్ 30 అని తెలియజేశారు. మరిన్ని వివరాలకు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఏ.సీ.ఇన్ వెబ్‌సైట్‌లో సందర్శించాలని లేదా కళాశాలలోని అధ్యాయన కేంద్రాన్ని సంప్రదించాలని తెలియజేశారు. పూర్తి వివరాలకు 7382929639,6301775925,9949581467 నెంబర్‌లను సంప్రదించాలని అన్నారు.

## గణేష్ మండపాల్లో భక్తుల కోలాహలం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసినటువంటి గణేష్ మండపాలు భక్తుల కోలాహలంతో సందడిగా మారాయి. పలు మండపాల నందు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు.

**-ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాదం**

బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలలో శనివారం మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేశారు. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ముందు రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

**-దిగ్విజయంగా సహస్ర దీపోత్సవ కార్యక్రమం**

నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో శాంతి స్కూల్ సెంటర్ నందు శ్రీఛత్రపతి శివాజీ మహారాజ్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్షిత్ వినాయక స్వామి వారి మండపంలో సహస్ర దీపోత్సవ దీపాలంకరణ కార్యక్రమం దిగ్విజయంగా ముగిసింది. వినాయకుని రూపంలో స్వస్తిక్ రూపంలో శివలింగ రూపంలో దీపాలంకరణ చేశారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**-కుంకుమార్చన**

నాగినేనిప్రోలు గ్రామంలో న్యూజనరేషన్ కమిటీ ఆధ్వర్యంలో వినాయకుని మండపం వద్ద కుంకుమార్చన నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామి వారికి సామూహిక కుంకుమార్చన చేశారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

**-చాకలి ఐలమ్మ సెంటర్‌లో అన్నప్రసాద వితరణ**

చాకలి ఐలమ్మ సెంటర్‌లో శనివారం సాయంత్రం స్థానిక రజక సంఘం యూత్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ చేశారు. సుమారు 2000 మంది ఈ అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు.

## గురుకులంలో ఘనంగా హిందీభాషా దినోత్సవం

బాలసముద్రం, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :

వరంగల్ హంటర్ రోడ్డులోని ధర్మసాగర్ సాంఘిక సంక్షేమ బాలిక గురుకులంలో శనివారం హిందీభాషా దినోత్సవం కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ సల్ల శైలజ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు విద్యార్థినులకు హిందీభాషా ఆవశ్యకత, వివిధ వృత్తుల్లోరాణించాలంటే ప్రపంచంలో ఎక్కడైనా ఉపాధి పొందాలన్నా హిందీ భాషా ఎంతో ఉపయోగపడుతుందని తెలియచేశారు. అలాగే పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలు మాడిశెట్టి సుధ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ దేశంలో ఎన్నో భాషలు యాసలతో కూడిన భిన్నత్వంలో ఏకత్వంతోకలిసి గొప్ప సంస్కృతి మనది అనితెలిపారు. ప్రపంచంలో చాలా దేశాలలోహిందీ భాషా మాట్లాడుతున్నారని, మహాత్మాగాంధీ కూడా దేశంలో ఐక్యత తీసుకరావడానికి హిందీభాషను ఎక్కువగా మాట్లాడేవారని, హిందీ భాషను లాంగ్వేజేస్ ఆఫ్ యూనిట్‌గా ప్రస్తావిస్తారని తెలిపారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచి హిందీపట్ల మక్కువ పెంచుకొని హిందీ మాట్లాడడం అలవాటు చేసుకోవాలని విద్యార్థులను కోరారు. ఈసందర్భంగా విద్యార్థినీలచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పబ్బతి రెడ్డి స్వరూప రాని,పాల్గొన్నారు.

## ప్రమాదంకరంగా భగీరథ వాల్‌గొయ్యి

**-ములకపాడు వద్ద పొంచి ఉన్న ప్రమాదం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని ములకపాడు క్రాస్ రోడ్డు వద్ద భగీరథ పైపులైన్ వాల్ గొయ్యి ప్రమాదకరంగా మారింది. నిత్యం ములకపాడు టూ మారాయిగూడెం వెళ్లే వాహనదారులు ఆ భగీరథ గొయ్యి వద్ద ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ములకపాడు నుంచి కొత్తపల్లి వరకు మిషన్ భగీరథ పైపులైన్ ద్వారా నిత్యం మంచినీరు సరఫరా చేసేందుకు ములకపాడు క్రాస్ రోడ్డు వద్ద వాల్‌ను నిర్మించారు. గతంలో ములకపాడు - మారాయిగూడెం రహదారి కిందకు ఉండడం వల్ల వాహనదారులకు ఆ వాల్‌గొయ్యి కనపడేది. ఇటీవల ములకపాడు నుంచి కొత్తపల్లి నూతన రహదారి ఎత్తును పెంచడంతో భగీరథ వాల్‌గొయ్యి భగీరథ కంటే కిందకు ఉంది. దీంతో వాహనదారులు కనపడకుండా ఉన్న ఆ గొయ్యి వద్ద ప్రమాదాలకు గురవుతున్నారు. దీంతో పలు గాయాలపాలు అవుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి భగీరథ పైపులైన్ వాల్ తొట్టెను రహదారి కంటే ఎత్తుగా నిర్మించి ఆ వాల్ గొయ్యిలో ఎవరికి ప్రమాదాలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రారంభానికి నోచుకోని బూర్గంపహాడ్ పబ్లిక్ టాయిలెట్స్

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ప్రజా అవసరాలకు ఐటీసీ పీఎస్‌పీడీ సంస్థ సౌజన్యంతో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధమైంది. పర్యవేక్షణ, నిర్వహణ ప్రధాన సమస్యగా మారనుందని సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు డీ.పున్నంచంద్ ఆరోపించారు. శనివారం ఆయన మాట్లాడుతూ .. ఐటీసీ సీఎస్ఆర్ నిధులతో నిర్మాణం చేశారు. నేటి వరకు ఐటీసీ అధికారులు, స్థానిక అధికారులు గాని పట్టించుకోకపోవడంతో ప్రారంభం సమస్యగా జటిలంగా మారే అవకాశం ఏర్పడిందన్నారు. మండల కేంద్రానికి వచ్చే ప్రజలు, బస్సు ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రారంభించకపోవడం ఆందోళన కలిగించే అంశంగా ఉందని వాపోయారు. ఆలోచన ఘనం, ఆచరణ శూన్యంగా అన్ని ఉన్నా ఏదో శని ఉన్నట్లు సామెతగా ఉందన్నారు. ఇప్పటికే పంచాయతీ, స్థానిక అధికారులు, ఎంపీడీవో, తహసిల్దార్ స్పందించి పబ్లిక్ టాయిలెట్స్ ప్రారంభించి, ప్రజా ఉపయోగంలోకి తీసుకురావాలని ప్రజల తరుపున కోరారు.

## గిరిజన తండాలలో హెల్త్‌క్యాంపులు ఏర్పాటుచేయాలి

పాలకుర్తి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :

నియోజకవర్గ కేంద్రంలో ఉన్నటువంటి గిరిజన తండాలలో హెల్త్‌క్యాంపులు ఏర్పాటు చేయాలని సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా అధ్యక్షులు లావుడ్య అనిల్‌చౌహాన్ కోరారు. మండలంలో దాదాపుగా 40కి పైగా గిరిజన గ్రామ పంచాయతీలు ఉన్నాయని, వెంటనే ప్రతీ తండాలో హెల్త్‌క్యాంపుల ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధుల భారి నుంచి కాపాడేవిధంగా చర్యలు తీసుకోవాలని, కొన్నితండాలకు అంబులెన్స్ వెళ్లడానికి కూడా రోడ్లు సరిగా లేక ఇబ్బందులకు గురికావడం జరుగుతుందని, దేవరుప్పుల మండలకేంద్రంలో కూడా 22గిరిజన గ్రామపంచాయతీలు, కొడకండ్ల మండలంలో 20కిపైగా గ్రామపంచాయతీలు ఉన్నాయని, తక్షణమే హెల్త్‌క్యాంపులు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు.